www.vaarthavedhikasurya.com
RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 1 | గురువారం | 05, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## రాజకీయ దురుద్దేశంతో
# కేసీఆర్‌కు నోటీసులు

- కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్,జూన్4(వార్త వేదిక సూర్య):** రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని..మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్

మిగతా 2లో..

### కవిత లేఖ వెనక కెసిఆర్ వ్యూహం

- అటెన్షన్ డైవర్ట్ చేయడానికే అన్న కొండా



**హైదరాబాద్, జూన్4(వార్తవేదిక సూర్య):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన లేఖ రాజకీయ డ్రామా మాత్రమేనని, దీని వెనుక అసలు స్కెచ్‌ను మాజీ సీఎం కేసీఆరే తయారుచేశారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఈ డ్రామా ద్వారా కవిత మీడియా దృష్టిని ఆకర్షించగలిగిందని, హెడ్ లైన్లలో నిలవడమే లక్ష్యంగా ఇది సాగించబడిందని వ్యాఖ్యానించారు. కవిత తన ఉద్దేశాన్ని

మిగతా 2లో..





## విజయోత్సవాల్లో
# ఘోర విషాదం!

- చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట..
- 11మంది మృత్యువాత.. 33 మందికి గాయాలు'
- ఐపీఎల్ విజేతలను చూసేందుకు బెంగళూరులో పోటెత్తిన అభిమానులు
- గేట్లు తీయడంతో భారీగా తొక్కిసలాట.. మృతుల్లో నలుగురు మహిళలు
- న్యాయ విచారణకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆదేశం
- బెంగళూరులో వేడుకల మధ్య ఒక యువకుడికి కత్తిపోట్లు
- హైదరాబాద్‌లో అభిమానుల హల్‌చల్.. పలుచోట్ల ట్రాఫిక్ జామ్

**బెంగళూరు,జూన్4(వార్త వేదిక సూర్య):** బెంగళూరులో బుధవారం తలపెట్టిన ఆర్‌సీబీ విజయోత్సవ వేడుకల్లో ఘోర విషాదం సంభవించింది. పరిమితికి మించి వేలాదిగా క్రికెట్ యువ అభిమానులు పోటెత్తడంతో చిన్నస్వామి

మిగతా 2లో..

### బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పున పరిహారం



**న్యూఢిల్లీ,జూన్4(వార్త వేదిక సూర్య):** బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన దుర్ఘటన హృదయ విదారకమైనదని, ఈ కష్ట సమయంలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం

మిగతా 2లో..



## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్

- ఆస్పత్రి క్యాంటీన్ కాంట్రాక్టర్ తొలగింపు




**హైదరాబాద్,జూన్4(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ ఎర్రగడ్డలోని మానసిక ఆరోగ్య కేంద్రంలో కలుషితాహారం ఘటనను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. కల్తీ ఆహార పదార్థాల సరఫరాకు కారణమైన ఆసుపత్రిలో ఆహార పదార్థాల సరఫరా కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభుత్వం ఆర్‌ఎంవో డాక్టర్ పద్మజను సస్పెండ్ చేసింది. కలుషిత ఆహారం

మిగతా 2లో..

## పహల్గామ్ దాడితో కేంద్రం అప్రమత్తం

- అమర్‌నాథ్ యాత్రకు భారీగా భద్రత



**న్యూఢిల్లీ,జూన్4(వార్త వేదిక సూర్య):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో 26 మంది మరణించిన నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్రకు కేంద్రం కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని నిర్ణయించింది. ఈ యాత్రకు ముందు ఉగ్రదాడి జరిగే అవకాశముందని కేంద్రం భావిస్తుంది. అలాంటి తరుణంలో అమర్‌నాథ్ యాత్రికుల భద్రత కోసం ఆపరేషన్ శివను కేంద్రం చేపట్టనుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా అమరనాథ్ యాత్ర ప్రారంభం నుంచి ముగింపు వరకు ఈ యాత్రికులకు పటిష్టమైన భద్రత కల్పించనున్నారు. ఈ అమర్‌నాథ్ యాత్ర సమయంలో

మిగతా 2లో..

## 2027 మార్చి 1 నుంచి
# జనాభా లెక్కల సేకరణ

- అప్పడే కులగణన కూడా జరిగే అవకాశం
- కేంద్ర అధికార వర్గాల వెల్లడి




**న్యూఢిల్లీ,జూన్4(వార్త వేదిక సూర్య):** దేశవ్యాప్త జనగణన ఎప్పుడు నిర్వహిస్తారోనన్న ఎదురుచూపులకు తెరపడనుంది. జనగణనపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం సన్నద్ధమవుతోంది. 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కింపు జరగనుందని కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు కులగణన కూడా

మిగతా 2లో..



# ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత

- క్యాబినెట్ సమావేశంలో నివేదిక సమర్పిస్తాం, పరిష్కారం కనుగొంటాం
- ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, జూన్4 (వార్త వేదిక సూర్య):** ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బాధ్యత, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన సమాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు. గత కొన్ని సంవ త్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేక పోయాం.

ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలనదే ప్రభుత్వ ఆలోచన అని

మిగతా 2లో..

## మీకు ప్రజలు అంటే లెక్కలేదు..
# దేవుళ్ళంటే లెక్కలేదు..

- కోడెలను కాపాడడం ప్రభుత్వానికి చేతకాకపోతే బిఆర్ఎస్‌కి కోడెల సంరక్షణ బాధ్యత అప్పగించండి. మేం కాపాడుకుంటాం.
- క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకొని వెంటనే బకాయి పడిన 18 వేల రూపాయలను విడుదల చేయాలి
- నోరు కట్టుకుంటే ఏడాదిలో 40 వేల కోట్ల రుణమాఫీ పూర్తి చేస్తానన్నావు. మరి ఎందుకు నోరు కట్టుకోవడం లేదు రేవంత్ రెడ్డి?
- వడ్లకుప్పల మీద రైతుల ఊపిరి ఆగిపోతుంటే, ఈ ప్రభుత్వానికి అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదు.
- రైతులకు 1100 కోట్ల బకాయి డబ్బులు విడుదల చేయాలి
- 48 గంటలు కాదు 48 రోజులు గడిచినా రైతులకు వడ్ల కొనుగోలు డబ్బులు రాలేదు.
- మాజీ మంత్రి హరీశ్ రావు

**నర్సాపూర్,జూన్4(వార్త వేదిక సూర్య):** వేములవాడ దేవాలయంలో కోడెల మరణం తెలంగాణ రాష్ట్రానికి అరిష్టం. వారం రోజుల్లో భక్తులు సమర్పించిన కోడెలు మరణించడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయి.రోజూ కోడెలు చనిపోతున్నా కూడా ప్రభుత్వానికి

మిగతా 2లో..



## 4 సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

- మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం
- లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి



**ఖమ్మం,జూన్4(వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో

మిగతా 2లో..

## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

- కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు
- గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత

**జోగులాంబగద్వాల,(వార్తవేదిక సూర్య):** ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాట పట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

### 2027 మార్చి 1 నుంచి
# జనాభా లెక్కల సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనున్నట్లు తెలిపాయి. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరఖండ్, లద్దాఖ్‌లతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం 2026 అక్టోబర్ ప్రారంభంలోనే లెక్కింపు మొదలుపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఈ జనాభా గణన రెండు దశల్లో నిర్వహించనున్నారు. మహిళలు, పురుషుల లెక్కింపుతో పాటు కులం, ఉపకులాలను లెక్కించి జాబితా రూపొందించనున్నారు. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా' పర్యవేక్షణలో జనాభా లెక్కలు నిర్వహిస్తారు. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరి సారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎప్పుడు నిర్వహిస్తారనేదాని పైనా స్పష్టత లేకుండా పోయింది. సరైన సమయంలో నిర్వహిస్తామని 2024లో ఓ సందర్భంలో కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. 16 ఏళ్ల తర్వాత తొలిసారి జనాభా గణన నిర్వహించనున్నారు. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

## పహల్గామ్ దాడితో కేంద్రం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ఆ మార్గంలో హై అలర్ట్ కొనసాగించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ఉన్నతాధికారులను స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో యాత్రా నివాస్ నుంచి ఈ యాత్ర కొనసాగే ప్రాంతమంతా అత్యంత భద్రతను ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఉన్నతాధికారులు, పోలీస్, పారా మిలటరీ ఉన్నతాధికారులు ఇప్పటికే ఈ మార్గంలో భద్రత చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సైతం ఈ యాత్ర భద్రతపై ఉన్నతాధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఈ మార్గంలో, బేస్ క్యాంపులు, సున్నితమైన ప్రాంతాలలో దాదాపు 50 వేల మందికిపైగా సైనికులను మోహరించనున్నారు. అలాగే డ్రోన్లు, హెలికాప్టర్లతో నిరంతర నిఘా కొనసాగించనున్నారు. మూడంచెల భద్రతను ఏర్పాటు- చేస్తున్నారు. ఇక ఈ మార్గం మొత్తం సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. యాత్రికుల భద్రతే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. అమరనాథ్ ప్రాంతానికి వెళ్లే మార్గంలో భద్రతా బలగాలు ఇప్పటికే 3డీ మ్యాపింగ్ నిర్వహించాయి. గుహలోకి వెళ్లే భక్తులు.. తిరిగి బయటకు వచ్చే మార్గాల వద్ద భద్రతను మదింపు చేస్తున్నారు. ఈ యాత్రలో యాత్రికుల భద్రత కోసం దాదాపు 50 కంపెనీలకు చెందిన పారా మిలటరీ బలగాలను రంగంలోకి దింపనున్నారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జులై 3న ప్రారంభమై.. ఆగస్ట్ 9వ తేదీతో ముగియనుంది. జులై 3వ తేదీన తొలి బ్యాచ్ యాత్రికులు శ్రీనగర్ నుంచి బస్సుల్లో ఈ యాత్రకు బయలుదేరి వెళ్లనున్నారు. హిమాలయాల్లో దాదాపు 3880 మీటర్ల ఎత్తులోని అమర్‌నాథ్ గుహలో శివుడిని దర్శించుకునేందుకు ఇప్పటికే వేలాది మంది భక్తులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న సంగతి తెలిసిందే.

### ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై
# ప్రభుత్వం సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

ఘటనలో ఒక రోగి మృతి చెందగా, 92 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. డిశ్చార్జి కమిటీ వార్డులో ఉంటున్న భూపాలపల్లికి చెందిన కరణ్ (30) అనే వ్యక్తి తీవ్ర అస్వస్థతతో మంగళవారం ఉదయం చనిపోవడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఉస్మానియా నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించి పర్యవేక్షిస్తున్నారు. మిగిలిన బాధితుల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించి ఆరా తీసారు. ఆస్పత్రిని సందర్శించారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ప్రత్యేకంగా చక్కెర పరమాన్నం చేశారు. దీంతోపాటు- అన్నం, కూర, అరటి పండ్లు, గుడ్లను రోగులకు వడ్డించారు. సాయంత్రం డీసీ వార్డు, కోర్టు వార్డుల్లో మొత్తం 71 మంది రోగులకు వాంతులు, విరేచనాలు కావడంతో వైద్యాధికారులు వారికి చికిత్స అందించారు. డీసీ వార్డులో ఉన్న కరణ్ జ్వరం, ఇతర సమస్యలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఎర్రగడ్డ ఆసుపత్రిలో నల్లా నీటిని ఆర్వో ప్లాంట్లకు పంపి.. వాటి ద్వారా రోగులకు సరఫరా చేస్తున్నారు. స్టీలు బిందెల్లో పట్టిన ఆ నీటిని రోగులు గ్లాసులతో ముంచుకుని తాగుతుంటారని అధికారులు తెలిపారు. ఇలా తాగునీరు కలుషితమైందా అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత చెప్పారు.

### ఉద్యోగుల సమస్యల
# పరిష్కారం మా బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే మా ప్రభుత్వం రాగానే మొదటి తారీకు నే జీతాలు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చాం, విజయవంతంగా అమలు చేస్తున్నాం వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో ఉద్యోగ సంఘాల సమస్యలపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధి కారులతో చర్చించి ఒక నివేదిక రూపొందించి క్యాబినెట్ కు నివేదిస్తాం, పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. సమావేశంలో అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్, సందీప్ కుమార్ సుల్తానియా, మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.

## కవిత లేఖ వెనక కెసిఆర్ వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

సాధించగలిగింది. బీఆర్ఎస్ ప్రజాదరణ కోల్పోతుండటంతో దృష్టి మళ్లించేందుకు ఇది వ్యూహాత్మకంగా తయారుచేసిన స్క్రిప్టు అని అన్నారు. ఇది పూర్తిగా ట్రాష్ డ్రామా. కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచే ఈ స్కెచ్‌లన్నీ జరుగుతున్నాయని కొండా తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్ కుటుంబం రాజకీయాల్లో ప్రొఫెషనల్. అవసరమైతే కాళ్లు పట్టుకుంటారు, లేకపోతే జుట్టు పట్టి తన్నేస్తారు. ఇదే వారి రాజకీయం, అని ఘాటుగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ బీజేపీ కలయికపై వస్తున్న ఊహాగానాలను కొండా ఖండించారు. 'కేసీఆర్ కుటుంబ సభ్యులు బీజేపీ వద్దకు వస్తే గేట్ వద్దే తన్ని తరిమేస్తాం,' అని మండిపడ్డారు. రాజకీయాల్లో సమీకరణాలు మారినా కొన్ని విలువలు మారవని స్పష్టం చేశారు. కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో సెటైర్లు వేసిన కొండా.. 'కేసీఆర్‌కు కుటుంబమే ప్రథమం, పార్టీ రెండవది, తెలంగాణ చివరిది,' అని అన్నారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భాన్ని గుర్తు చేస్తూ, కాంగ్రెస్‌తో బీఆర్ఎస్ అప్పుడే పొత్తు పెట్టు కుందని ఆరోపించారు. మేమైతే కవితను అరెస్ట్ చేశాం. మరి కాంగ్రెస్ ప్రభుత్వాలు కేసీఆర్, కేటీఆర్‌ను ఎవరినైనా అరెస్ట్ చేశాయా అని సూటిగా ప్రశ్నించారు.

### రాజకీయ దురుద్దేశంతో
# కేసీఆర్‌కు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ప్రాంగణం మంగళవారం ఉదయం ఉద్రిక్త వాతావరణాన్ని చూసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జారీ చేసిన నోటీసులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ధర్నాకు భారీ సంఖ్యలో జాగృతి కార్యకర్తలు తరలివచ్చారు. కవిత తన వ్యాఖ్యలతో ఈ వ్యవహారాన్ని పూర్తిగా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కేసీఆర్ తన గట్టి గుండెతోనే కాళేశ్వరం లాంటి మహత్తర ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించబడ్డాయి. ఇలాంటి ప్రాజెక్టుపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాళేశ్వరం కమిషన్ కాదు, ఇది కాంగ్రెస్ కమిషన్. ప్రాజెక్టును బద్నాం చేయడమే వారికి గోల్,' అని విమర్శించారు. బీజేపీపై కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నాడన్న కారణంతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదు. ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా నోరు విపించకపోవడం శోచనీయం. ఆయన కనీసం బకనచర్ల ప్రాజెక్టు విషయానికైనా స్పందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండించారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిందని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### విజయోత్సవాల్లో
# ఘోర విషాదం!

(మొదటి పేజీ తరువాయి)

స్టేడియం గేట్ల వద్ద భారీగా తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 11 మంది మృత్యువాతపడ్డారు. 33మంది గాయపడ్డారు. బెంగళూరు జట్టు (రాయల్ చాలెంజర్స్ బెంగళూరు) 18 ఏళ్ల తర్వాత తొలిసారి ఐపీఎల్ కప్‌ను గెలుచుకుంది. ఈ సందర్భంగా బెంగళూరులో పలు కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆర్‌సీబీ క్రికెటర్లు సాయంత్రం 6గంటలకు స్టేడియానికి చేరుకుంటారని నిర్వాహకులు ప్రకటించారు. స్టేడియం సామర్థ్యం 30-40 వేలు. కానీ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, కెప్టెన్ రజత్ పటీదార్ సహా తమ అభిమాన ఆటగాళ్లను ప్రత్యక్షంగా చూసేందుకు మధ్యాహ్నం ఒంటి గంటకే లక్షమంది తరలివచ్చారని సమాచారం. మరో మూడు గంటల్లో ఇంకో లక్షమంది అక్కడకు చేరుకున్నారు. వారిని నిర్వాహకులు, పోలీసులు అదుపు చేయలేకపోయారు. దీంతో తొక్కసలాట చోటుచేసుకుంది. కార్యక్రమ వివరాలను ముందుగా అందించకపోవడం, అభిమానులకు నిర్దిష్ట మార్గదర్శకాలు జారీ కాకపోవడంతో ఈ దారుణం చోటుచేసుకుందని సమాచారం. మృతులలో నలుగురు మహిళలు, ఆరుగురు పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు.

#### స్టేడియం కాదు.. జన సంద్రమే..

షెడ్యూల్ ప్రకారం బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు అహ్మదాబాద్ నుంచి ఆర్‌సీబీ క్రికెటర్లు బెంగళూరు చేరుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు స్టేడియం సమీపంలోని విధానసౌధ తూర్పు ద్వారం వద్ద ఐపీఎల్ విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం సన్మానం ఏర్పాటుచేసింది. అక్కడికీ వేలాదిమంది వెళ్లారు. మరోవైపు, చిన్నస్వామి స్టేడియం చుట్టూ ఎటుచూసినా రెండు కిలోమీటర్ల మేర ఇసుకేస్తే రాలనంతమంది జనం కనిపించారు. వీరందరూ సాయంత్రం నాలుగు గంటలు దాటిన తర్వాత స్టేడియం గేట్ల వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ ఉన్న వారి సంఖ్య లక్ష దాటిందని సమాచారం. అయితే, నిర్వాహకులు ఇదేం పట్టించుకోకుండా ఒక్కసారిగా 3, 12, 18, 19, 20 నంబరు గేట్లన్నింటినీ తెరిచారు. అంతే...వేలాదిమంది దూసుకుపోయారు. ఈ క్రమంలో చాలామంది కిందపడ్డారు. వారిని తొక్కుకుంటూ మిగతావారు ముందుకెళ్లారు. పెద్ద ఎత్తున పోలీసు బలగాలు అక్కడికి చేరుకుని లాఠీచార్జి చేశాయి. కిందపడినవారికి సహాయక చర్యలు ప్రారంభించాయి. భారీగా జనం నిండిపోవడంతో అంబులెన్స్‌లు వారిని దాటుకుని సకాలంలో చేరుకోలేకపోయాయి. దీంతో గాయపడినవారిని చేతులపై ఎత్తుకుని సమీపంలోని వైదేహి ఆస్పత్రి వైపు పోలీసులు పరుగులు తీశారు. ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగానే నలుగురు మృతి చెందారు. శివాజీ నగర్‌లోని బౌరింగ్ ఆసుపత్రికి తరలించిన 24మందిలో ఏడుగురు మృతి చెందారు.

#### న్యాయ విచారణకు సిద్దరామయ్య ఆదేశం

చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట సంఘటనపై న్యాయ విచారణ జరిపిస్తామని సీఎం సిద్దరామయ్య ప్రకటించారు. ఊహించినదానికంటే ఎక్కువ జనం రావడంతోనే ప్రమా దం జరిగిందని, బందోబస్తు ఏర్పాట్లలో పోలీసులు విఫలమయ్యారన్నారు. మృతులకు రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు ఉచిత వైద్యం అందిస్తామని సీఎం తెలిపారు.

#### అస్తవ్యస్తం.. గందరగోళం..

విధానసౌధ తూర్పుద్వారం వద్ద ఆర్‌సీబీ జట్టు క్రీడాకారులను సన్మానించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అక్కడికి వేలాదిమంది తరలివచ్చారు. రోడ్డును పూర్తిగా బ్లాక్ చేశారు. విధానసౌధకు దాదాపు 15 అడుగులకుపైగా ఎత్తైన గేట్‌లు ఉన్నాయి. వాటిపైకి ఎక్కి అవతలకు వెళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. విధానసౌధ వద్దకు నాలుగైదువేలమంది వస్తారని అంచనా వేశారు. కానీ 60వేలమందికిపైగా జనం చేరడంతో పోలీసులు నియంత్రించలేకపోయారు.

## బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. దీంతోపాటు మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు. బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ వేడుకల్లో జరిగిన తొక్కిసలాట భయానక దృశ్యాల్ని మిగిల్చింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 11 మంది మరణించారు. ఈ విషాదకర ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా స్పందించారు. ఈ వేడుకలకు మేము ఊహించలేని విధంగా జనాలు వచ్చారని సీఎం అన్నారు. స్టేడియం సామర్థం 35,000 మంది కాగా, అనూహ్యంగా రెండు నుంచి మూడు లక్షల మంది హాజరయ్యారని వెల్లడించారు.

# మీకు ప్రజలు అంటే లెక్కలేదు.. దేవుళ్ళంటే లెక్కలేదు..

(మొదటి పేజీ తరువాయి)

చీమకుట్టినట్టైనా లేకపోగా కనీస స్పందన కూడా లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం కోడెలకు గడ్డిపెట్టే పరిస్థితి లేదా? ఎందుకు ఇంత నిర్లక్ష్యం.కలెక్టర్, అధికారులు, దేవదాయ శాఖ, పశుసంవర్ధక శాఖ ఏం చేస్తున్నట్టు?దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ దేవస్థాన పరిస్థితి ఇలా ఉంటే ఎలా? కోడెలను కాపాడలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాకపోతే చెప్పండి. బీఆర్ఎస్ పార్టీకి కోడెల సంరక్షణ బాధ్యత అప్పగించండి. మీకు ప్రజలు అంటే లెక్కలేదు. దేవుళ్ళంటే లెక్కలేదు.

వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి ప్రజల్ని మోసం చేశారు. 500 రోజులు దాటినా ఇప్పటివరకు 6 గ్యారంటీల అమలుకు దిక్కులేదు. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేస్తామని రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు. రేవంత్ రెడ్డి నీ నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రానికి అరిష్టం జరుగుతుంది. రేవంత్ రెడ్డి పాలన అంతా ఆగమాగం. ఒక్క మాట అయినా నిలబెట్టుకున్నవా రేవంత్ రెడ్డి.

కేసీఆర్ గారేమో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపాడు. రేవంత్ రెడ్డి అబద్దాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపాడు. మొదటి సంతకంతో రుణమాఫీ చేస్తానని, నోరు కట్టుకుంటే ఏడాదిలో 40 వేల కోట్ల రుణమాఫీ పూర్తి చేస్తానన్నావు. ఎందుకు నోరు కట్టుకోవడం లేదు రేవంత్ రెడ్డి?

40 వేల కోట్ల రుణమాఫీ ఇప్పటివరకు చేయలేదు. పంటలు కోతకొచ్చి అమ్ముకున్నా ఇప్పటివరకు రైతులకు యాసంగి రైతుబంధు రాలేదు. వడ్ల కుప్పల మీద రైతుల ఊపిరి ఆగిపోతుంటే పిట్టల్లా రైతులు రాలిపోతుంటే, రేవంత్ రెడ్డికి అందాల పోటీ మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదు. కనీసం ఆ రైతు కుటుంబాలను ముఖ్యమంత్రి కానీ మంత్రులు గాని పరామర్శించకపోవడం దుర్మార్గం. రైతు బీమా ప్రీమియం రేవంత్ రెడ్డి కట్టకపోవడం వల్ల చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు భీమా రావడం లేదు. కొత్త రేషన్ కార్డులు ఇస్తానని చెప్పి ఒక్క రేషన్ కార్డు ఇయ్యలేదు. ఇందిరమ్మ ఇల్లు అన్నావు దాని ఊసు లేదు. యువ వికాసాన్ని వాయిదా వేస్తివి. రైతుబంధు వేస్తా అన్నావ్ అది వాయిదా వేస్తివి. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం 1100 కోట్లు బకాయి పడింది. వెంటనే 1100 కోట్ల బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. 48 గంటలలో కొన్న వడ్లకు డబ్బులు వేస్తున్నాం అని చెప్పిండు ఉత్తం కుమార్ రెడ్డి. 48 రోజులు అయిపోయినా డబ్బులు రాలేదు. ఉమ్మడి మెదక్ జిల్లా, కామారెడ్డి జిల్లా, నిజామాబాద్ జిల్లాల్లో జొన్న కొనుగోలు జరిగింది కానీ రెండు నెలలు అయినా ఒక్క రూపాయి కూడా జొన్నలకు ప్రభుత్వం విడుదల చేయలేదు.ప్రస్తుత క్యాబినెట్ మీటింగ్లో రైతుబంధు డబ్బులు మూడు పంటలకు కలిపి ఎకరాకు 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

పోయిన వానా కాలం 6,000 రూపాయలు, పోయిన యాసంగి 6,000 రూపాయలు, వచ్చే వానాకాలానికి 6,000 కలిపి ఎకరానికి 18 వేల రూపాయలు రైతుబంధు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. భట్టి విక్రమార్క గత మూడు బడ్జెట్ సమావేశాల్లో రైతులు ఒక్క రూపాయి కట్టకుండా ప్రభుత్వమే డబ్బులు కట్టి పంటల బీమా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బడ్జెట్ స్పీచ్ లో, అసెంబ్లీలో చెప్పినా కూడా అమలు చేయరా?

ఇక నుండి ఒక రూపాయి తీసుకోకుండా అసెంబ్లీలో చెప్పిన మాట ప్రకారం ఈ వానాకాలం పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. జీలుగు విత్తనాలు సరఫరా చేయడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది. విత్తనాలను కూడా సరఫరా చేయడం చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. సన్నబడ్లకు బోనస్ లేదు, వడ్లు కొనడం లేదు, రైతుబంధు లేదు, రైతు బీమా లేదు, పంటల బీమా అని రైతులను మోసం చేశారు. ఏ ఒక్క పథకం కూడా రైతుల కోసం అమలు చేయలేదు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులకు నిధులు విడుదల చేశామని ముఖ్యమంత్రి ప్రకటించారు కానీ ఇప్పటివరకు ఒక రూపాయి రైతులకు ఇవ్వలేదు.

రైతులంటే ఈ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపు? పదేండ్ల కేసీఆర్ పాలనలో ఏ రోజు కూడా రైతు బీమా ఆగలేదు. రైతుబంధు ఆగలేదు. రైతులకు ఇచ్చే విత్తనాలు ఆగలేదు. కాంగ్రెస్ నాయకుల సొంత ఆదాయం మీద దృష్టి పెడుతున్నారు తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఆనాడు కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి 2 వేల కోట్లు పెట్టిపోతే మా ప్రభుత్వ హయాంలో వాటిని చెల్లించి పథకాన్ని కొనసాగించాం.

18 నెలల్లో ఢిల్లీ నుంచి వచ్చిన డబ్బులే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ కి ఒక రూపాయి చెల్లించలేదు. అసెంబ్లీలో చెప్పి, బడ్జెట్ స్పీచ్ లో చెప్పిన మాటలకు విలువ లేకపోతే ప్రజల్లో ఏం గౌరవం ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలు ఫీజులు చెల్లించలేక చదువులు మధ్యలోనే ఆపే పరిస్థితి వచ్చింది. రీజనల్ రింగ్ రోడ్ కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే సాంక్షన్ అయ్యింది.

కేసీఆర్ ప్రభుత్వంలోనే రీజినల్ రింగ్ రోడ్డుకి ల్యాండ్ అక్విజేషన్ జరిగింది.ఈ ప్రభుత్వం వచ్చాక రీజనల్ రింగ్ రోడ్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించలేదు. రీజినల్ రింగ్ రోడ్‌లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చేందుకు హడ్కో నుండి 3,000 కోట్లు అప్పు తెచ్చారు. కానీ ఒక రైతుకి కూడా చెల్లించలేదు. ఆ డబ్బుని బడా కాంట్రాక్టర్లు కట్టబెట్టారు. ప్రభుత్వ నోటిఫికేషన్ ఇచ్చినందుకు ఆ భూమిని అమ్ముకోలేకపోతున్నారు. పెళ్లికో, పిల్లలు చదువుకో అమ్ముకోలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నర్సాపూర్ కొత్తపేట గ్రామానికి చెందిన కంచనపల్లి శేఖర్ అనే రైతు ఈ రోజు ఆత్మహత్యాయత్నం చేశాడు.

సిద్దిపేట జిల్లా మరికొక్క మండలం నరసన్నపేట గ్రామంలో బిక్షపతి అనే రైతు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. 18 నెలలుగా నోటిఫికేషన్ వచ్చి రీజనల్ రింగ్ రోడ్ కింద ఉన్న భూమికి డబ్బులు ఇవ్వనందుకు ఆత్మహత్య చేసుకున్నాడు.అధికారుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ తిరిగి అలసిపోయిన రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తోంది. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలకు అన్నం పెట్టలేని ప్రభుత్వం, ఎర్రగడ్డ మానసిక వైద్యాలయంలో రోగు లకు అన్నం పెట్టలేని దుస్థితి. 70 మంది మానసిక రోగులు విషా హారం తిని అనారోగ్యం పాలయ్యారు. అందులో ఒకరు చనిపో యారు. మానసిక పరిస్థితి బాగాలేక దావఖానాలో చేరిన మానసిక రోగులను సరైన భోజనం పెట్టలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.

బీఆర్ఎస్ నాయకులను, కేసీఆర్‌ని, కేటీఆర్‌ని, హరీష్ రావుని అక్రమ కేసుల్లో ఇరికించే ప్రయత్నమే తప్ప ప్రజలకు పనికొచ్చే ఒక్క పని కూడా చేయడం లేదు. మా ఎమ్మెల్యేలపై, కార్యకర్తలపై కేసులు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి అసలు పని చేయడం లేదు. క్యాబినెట్ మీటింగ్లో పంటలకు రావాల్సిన డబ్బులను చెల్లించాలని మరోసారి డిమాండ్ చేస్తున్నాం.

# 4 సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు-ందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్నిగత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.

ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటు-oబ సభ్యులు కట్టు-కున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పే ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

# ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన టెంట్లు, కంటైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేకపోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించడంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరంగంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కంటెనర్లు, టిప్పర్లు, హిటాచీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజనై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరహార దీక్షలు కొనసాగించినట్లు పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామితో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుందని.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఘనంగా చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎల్ బి నగర్, జూన్ 4(వార్తా వేదిక సూర్య):
చైతన్యపురి డివిజన్ బి ఆర్ ఎస్ నాయకుడు సొంటి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. న్యూ దిల్సుఖ్నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యుల మధ్యన వేడుకలు నిర్వహించగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అభిమానులు భారీ గజమాలతో చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రజలందరికీ అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు శాలువాలు పూలమాలలు తో ఘనంగా సత్కరించి అభినందించారు.

## పేట ఎస్సైగా ప్రవీణ్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

పెద్ద శంకరంపేట,జూన్ 4(వార్తా వేదిక సూర్య):
పెద్ద శంకరంపేట.. పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రవీణ్ రెడ్డి బుధవారం




బాధితులు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తా అన్నారు అసాంఘిక కార్యక్రమంలో జూదం అక్రమ మద్యం బెట్టింగ్ తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండి ద్వితీయ చక్ర వాహనదారులు మద్యం తాగి వాహనం నడిపిన హెల్మెట్ లేకుండా నడిపిన కఠిన చర్యలు తప్పవని సూచించారు ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, జూన్ 4(వార్తా వేదిక సూర్య):
దేవరకొండ నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర



కుమార్ పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ,జూన్ 4(వార్తా వేదిక సూర్య): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. కాలుష్యం వల్ల కలిగే అనర్థాలు, పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 5 న నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని



పురస్కరించుకొని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ బుధవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. వివిధ రకాల కాలుష్యాల వల్ల ప్రతి నిత్యం సమాజం అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నదని, అందువల్ల అన్ని రకాల కాలుష్యాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వాయు, జల ,శబ్ద,భూమి , ప్లాస్టిక్ వంటి ఎన్నో హానికర కాలుష్యాలు సమాజంలో విచ్చలవిడిగా ఉన్నాయని , ఇవి పర్యావరణంతో పాటు, జీవ,జంతు జాలాల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయని తెలిపారు.
వీటి గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ప్లాస్టిక్ స్థానంలో పేపర్ ,గుడ్డ కు సంబంధించిన పరికరాలు వాడాలని, స్టీల్ బాటిళ్లు, టిఫిన్ బాక్సులు, క్లాత్ బ్యాగుల వంటివి ఉపయోగించాలని కోరారు. పారిశ్రామిక వ్యర్థాలను నదుల్లోకి, చెరువులోకి వదల వద్దని, నదులు చెరువులను శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నదులే దేశానికి జీవనాడులని అన్నారు. అలాగే వాయుకాలుష్యం లేకుండా ,శబ్ద కాలుష్యం లేకుండా చూసుకోవాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త, చెదారం వేయడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి నల్గొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న ,సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నకిలీ సర్టిఫికెట్ జిహెచ్ఎంసిలో భారీ కుంభకోణంపై విచారణకు డిమాండ్ చేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్లక్ష్యం, ప్రభుత్వ భూముల కబ్జా, నకిలీ సర్టిఫికెట్ల కుంభకోణంపై ప్రశ్నల వర్షం. .. కీలక అంశాలపై నిలదీత**

మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 4(వార్తా వేదిక సూర్య):
హైదరాబాద్‌లోని జి హెచ్ ఎం సి హెడ్ ఆఫీస్‌లో జరిగిన బుధవారం కౌన్సిల్ సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, మైలర్ డివిజన్ కార్పొరేటర్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఇతర బీజేపీ కార్పొరేటర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గ్రేటర్ హైదరాబాద్ జి హెచ్ ఎం డి ఏ కమిషనర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...తాను గత పదేళ్లుగా, అంటే 2014 నుంచి ఇప్పటివరకు కౌన్సిల్ సమావేశాల్లో 15 సార్లు కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు సంబంధించి ప్రశ్నలు అడిగినట్లు తెలిపారు. ఈ విషయంపై మాట్లాడే అవకాశం ఇచ్చిన మేయర్‌కు ధన్యవాదాలు తెలిపారు. 2009లో హెచ్ ఎం డి ఎస్ ప్రారంభించిన కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను 2014లో జి హెచ్ ఎం సి కి అప్పగించిన తర్వాత, అప్పటి కమిషనర్ జనార్దన్ రెడ్డి, బొంతు రామ్మోహన్ రావు ఉన్నప్పుడు కూడా అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించామని, జి హెచ్ ఎం సి అధికారుల దృష్టికి కూడా తీసుకువచ్చామని ఆయన గుర్తు చేశారు. నిధులు లేవని చెప్పడం, తాము మేయర్ లేదా కమిషనర్‌ను కలిసి నిధులు మంజూరు చేయమని కోరినా, ఇప్పటికీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను అసంపూర్తిగా ప్రారంభించారని, కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకముందే, ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆరోజు ఉన్న అధికారులు, ప్రభుత్వాలు ఆఘమేఘాల మీద స్థానిక ఎమ్మెల్యేతో కలిసి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించాయని అన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కోచ్‌లు లేరని, ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని ప్రశ్నించారు. క్రీడా శాఖ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఎలాంటి సౌకర్యాలు కల్పించిందో స్పష్టం చేయాలని, తెలంగాణలోని విలువైన క్రీడా కోచ్‌లకు అందులో అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

దీనిపై సానుకూలంగా స్పందించిన మేయర్, ఈ విషయాన్ని కమిషనర్‌తో మాట్లాడగా, కమిషనర్ ఆర్.వి. కర్ణార్ మాట్లాడుతూ... కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభించి దాదాపు రెండేళ్లు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. అతి త్వరలో మేయర్,



ఇతర అధికారులతో కలిసి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సందర్శించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనుల కొరకు అన్ని విభాగాల నుండి నిధులు మంజూరు చేయించి, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి (హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్) మరియు ఎలక్ట్రానిక్ లైటింగ్ సిబ్బందితో కలిసి అతి త్వరగా పూర్తి చేయడానికి అన్ని విధాలా కృషి చేస్తామని కమిషనర్ సభకు తెలియజేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, నకిలీ సర్టిఫికెట్ల కుంభకోణంపై కీలక డిమాండ్లు అనంతరం మరో అంశంపై మాట్లాడుతూ... కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి 'ఆదాబ్ హైదరాబాద్' పేపర్‌లో వచ్చిన ఒక వార్తపై మేయర్‌ను సభాముఖంగా జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ప్రభుత్వ భూములు అవినీతి అడ్డాగా మారాయని, చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ఉప్పల్ మండలంలోని సర్వే నంబర్ 581/1 లో 7 ఎకరాల 31 గుంటల భూమికి జి హెచ్ ఎం సి నుండి పర్మిషన్ ఇచ్చారని, అయితే వారు దానిని ప్రభుత్వ భూమి అయిన సర్వే నంబర్ 584లో నిర్మిస్తున్నారని ఆరోపించారు. దీనిపై కలెక్టర్ కూడా చర్యలు తీసుకోవాలని 9 నెలల క్రితం జి హెచ్ ఎం సి కి నోటీస్ ఇచ్చినా స్పందన లేదని అన్నారు. ప్రభుత్వ భూములు, పార్కులు, ఖాళీ స్థలాలు కబ్జాలకు గురవడానికి అధికారులు మూలకారణమని, దీనిపై సీరియస్‌గా స్పందించాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తానని మేయర్ తెలిపారు.

### బర్త్/డెత్ సర్టిఫికెట్ల కుంభకోణంపై విచారణకు డిమాండ్

మరో ముఖ్యమైన విషయంగా బర్త్/డెత్ సర్టిఫికెట్ల గురించి ప్రస్తావించారు. గత రెండేళ్లుగా జి హెచ్ ఎం సి అధికారులు సుమారు 25,700 బర్త్/డెత్ సర్టిఫికెట్లు అసంపూర్తిగా లేదా అనధికారికంగా జారీ అయ్యాయని స్వయంగా ఒప్పుకున్నారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందులో 2700 సర్టిఫికెట్ల రివిజన్ జరిగిందని, అయితే దీనిపై ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. టెర్మినేట్ అయిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు నకిలీ సర్టిఫికెట్లు జారీ చేసి, జి హెచ్ ఎం సి నుండి వెళ్లి నార్సింగ్ మున్సిపాలిటీలో చేరి, అక్కడ బంగ్లాదేశ్ నివాసితులకు డెత్ సర్టిఫికెట్లు జారీ చేశారని ఆరోపించారు. ఒక సర్టిఫికెట్ జారీ చేయడానికి రూ. 5 లక్షలు తీసుకుంటున్నారని, ఇది అత్యంత ఆశ్చర్యం కలిగించే విషయమని అన్నారు. పార్టీలకు అతీతంగా ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. 5 లక్షలకు ఒక సర్టిఫికెట్ అమ్ముతున్నారంటే ఇది దేశ భద్రతకు ఎంత ముప్పు అని ఆయన అన్నారు. నకిలీ బర్త్/డెత్ సర్టిఫికెట్లు జారీ అయిన వారిపై, వాటిని జారీ చేసిన వారిపై విజిలెన్స్ కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# శివరాంపల్లి రైల్వే గేటు సమస్య: బీజేపీ - బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం

**బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ ప్రవర్తన "కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు**

**భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు బోదా పాండు**

**ప్రజల సమస్యలపై రాజకీయ వాదోపవాదం : మైలార్‌దేవ్‌పల్లిలో వేడి రాజకీయం**

మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 4(వార్తా వేదిక సూర్య):
రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో శివరాంపల్లి రైల్వే గేటు మూసివేతపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, భారతియ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. బుధవారం కాటేడాన్‌లోని పార్టీ కార్యాలయంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తోకల శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. నిన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, ప్రజలు శివరాంపల్లి రైల్వే గేటు మూసివేతకు నిరసనగా ఆందోళన నిర్వహించారు. ఈ సమస్యను కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డికి వివరించి, ఎంపీ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. అయితే, ఈ సమస్య పరిష్కారం కావడం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్‌కు ఇష్టం లేనట్లుందని, వారికి రాజకీయం చేయడానికి కుదరదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పాండు ఆరోపించారు. రైల్వే గేటు మూసేటప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎంపీ, ఎమ్మెల్యేలు నిమ్మకు నీరెత్తినట్లు ఉండి, ఇప్పుడు కార్పొరేటర్ సీటు, ఇతర పదవులు రాగానే "కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు" మతిస్థిమితం లేకుండా తనపై మాట్లాడుతున్నారని అయన విమర్శించారు. బాబుల్ రెడ్డి నగర్,




మార్కండేయ నగర్, సాయిబాబా నగర్, రామకృష్ణ హిల్స్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి, తెగిన మ్యాన్‌హోల్స్, పొంగుతున్న డ్రైనేజీల దగ్గర ఫోటో షూట్‌లు తప్ప బీఆర్ఎస్ వల్ల ప్రజలకు ఏమీ జరగదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని అయన హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ సమస్య బీజేపీ పార్టీ ఆధ్వర్యంలోనే పరిష్కారం అవుతుందని, ప్రజలు అందజేసిన వినతి పత్రం తరువాత కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కొండా విశ్వేశ్వర్ రెడ్డితో మాట్లాడి రైల్వే జీఎం దగ్గరికి వెళ్ళడానికి సమయం తీసుకున్నారని తెలిపారు. ప్రజల మేలు కోరే వ్యక్తులు అయితే మాతో పాటు వచ్చి సమస్యను పరిష్కరిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు ఆడికే జనార్దన్, రావుల భాస్కర్, వెంకట్ రమణ గుప్తా, సంతోష్ గౌడ్, బొమ్మ రాజు, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఈసీఐఎల్ అధికారులు

నల్లగొండ,జూన్ 4(వార్తా వేదిక సూర్య):
దివ్యాంగులు, మానసిక వికలత్వంతో బాధపడే చిన్నారులు, రక్తహీనత ,ఇతర నరాల వ్యాధులతో బాధపడేవారికి చికిత్స ద్వారా సహాయం చేసేందుకు ముందుకు రావాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈసీఐఎల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను కోరారు.
బుధవారం ఈసీఐఎల్ కి చెందిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ వేణుబాబు, హెచ్ ఆర్ మేనేజర్ దుర్గా ప్రసాద్ లు జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ చాంబర్లో కలిసి సామాజిక బాధ్యత కింద దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటార్ సైకిళ్ళు, కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల సైకిళ్ల వంటివి తాము పంపిణీ చేస్తున్నామని, నల్గొండ జిల్లాకు 100 బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో సుమారు 52 వేల మంది విభిన్న సామర్థ్యాలు (దివ్యాంగులు) కలిగిన వారు ఉన్నారని, ఇందులో గతంలో ఫ్లోరైడ్ వ్యాధికి గురైన వారితో పాటు, మానసిక వికలత్వం కలిగిన వారు , నరాల బలహీనత ఉన్న వారు,700 మంది చిన్నారులు మానసిక వికలత్వంతో బాధపడుతున్న వారు అలాగే కదలలేని పరిస్థితిలో మంచానికే పరిమితమైన వారున్నారని తెలిపారు. దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ సైకిళ్ల తో పాటు, సీటీ స్కాన్, ఎంఆర్ స్కానింగ్ యంత్రాలు, అవసరమైన ఐ ఈ సి మెటీరియల్, అలాగే చికిత్సకు సంబంధించిన సహాయాన్ని చేయాలని కోరారు . దేవరకొండ, మిర్యాలగూడ లలో మారుమూల గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని , ఇక్కడి ప్రజలు వైద్యానికై అటవీ ప్రాంతం నుండి దేవరకొండ ,మిర్యాలగూడ, నల్గొండ లకు రావాల్సిన వస్తున్నదని, లంబాడ ,చెంచు గూడెంలలో సహాయం అవసరం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఎంతోమంది యుక్తవయసు బాలికలు జిల్లాలో రక్తహీనతతో బాధపడుతున్నారని, రక్తహీనతను తగ్గించేందుకు వారిని చైతన్యవంతులను చేసే



విషయంలో ఐ ఈ సి సామాగ్రిని అందిస్తే బాగుంటుందని చెప్పారు. ఇందుకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ వేణుబాబు స్పందిస్తూ దివ్యాంగుల అవసరాలపై ప్రత్యేకంగా ప్రతిపాదనలు రూపొందించి తమకు సమర్పించాలని ,గతంలో ఇతర జిల్లాలలో రక్తహీనతను తగ్గించేందుకు తాము కృషి చేశామని, బేస్ లైన్ సర్వే చేసిన తర్వాత రిపోర్ట్ ను సమర్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిడిపిఓ హరిత, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం ప్రోగ్రాం అధికారి నాగిరెడ్డి, తదితరులు హాజరయ్యారు.

**ఎమ్మార్పీఎస్ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్ విహెచ్‌పిఎస్, ఎం ఈ ఎఫ్ ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే**

# జూన్ 5న అనుబంధ సంఘాల సభను జయప్రదం చేయండి



### ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఎద్దుల ఎల్లయ్య పిలుపు

దేవరకొండ, జూన్ 4(వార్తా వేదిక సూర్య):
ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎం ఎస్ ఎఫ్ వి హెచ్ పి ఎస్ ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో అంబేద్కర్ భవన్ లో జూన్ 5వ తేదీన ఉదయం 10 గంటలకు జరిగే సమీక్ష సమీక్ష సమావేశానికి గౌరవనీయులు పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎంఆర్పిఎస్ ఉద్యమ నిర్మాత పెద్దలు మందకృష్ణ మాదిగ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గోవిందా సురేష్ మాదిగ ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కొండమల్లేపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు తప్పక హాజరుకావాలని ఆయన భవిష్యత్ కార్యక్రమాన్ని ఈ సమావేశంలో నిర్ణయించబోతున్నామని ఆయన కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య




### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు లక్ష్మి నర్సింహారెడ్డి

**మోత్కూరు,జూన్ 04(వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుఱ్ఱం లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు పెంచుటకై టి.ఎస్ .యు.టి.ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 3న కలెక్టరేట్ కార్యాలయం వద్ద ప్రారంభించిన ప్రచారజాత బుధవారం నాడు మోత్కూరు వచ్చిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మార్చిలో జరిగిన పదోతరగతి పరీక్షలు జరిగాయని ... ఇటీవల ఆ పదోతరగతి పరీక్షా ఫలితాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు, ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలల ఘనతను చాటారని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన నైతిక విలువలతో కూడిన విద్యాబోధన ఉంటుందని చెప్పారు. తల్లిదండ్రులు, మేధావులు ఆలోచించి ప్రైవేట్ పాఠశాలలో కన్నా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయవల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం కోసం ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసుకొని జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్న యు.టి.ఎఫ్. జిల్లా నాయకులను లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అభినందిం చారు. టీ.ఎస్ యు టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో 572 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కావడం సంతోషించదగ్గ విషయమన్నారు.. అదే విదంగా 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల్లో 70% విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని అన్నారు. యు.టి.ఎఫ్.జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు మాట్లాడుతూ మార్కులే కాకుండా విద్యార్థి సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా విద్యా బోధన చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను దేవినేని అర్చన, కాటం శివాని , ఎడ్ల అక్షయశ్రీ, లను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏ వెంకటాచారి ,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దబ్బెటి శైలజ ,విశ్రాంత ఉపాధ్యాయులు మొగులపల్లి సోమయ్య, యామగాని బుగ్గయ్య, సిపిఎం నాయకులు బొల్లు యాదగిరి ,మండల శాఖ అధ్యక్షులు దర్శనం వెంకన్న ,ప్రధాన కార్యదర్శి అన్నారం సత్తయ్య, శ్యాం కుమార్, తొర్ర ఉప్పలయ్య, మల్లేష్ విద్యార్థుల తల్లిదండ్రులు ఎడ్ల రాము, దేవినేని నర్సింగరావు, రచ్చ పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ రావి నారాయణరెడ్డి జయంతి

**రామన్నపేట, జూన్ 04(వార్తా వేదిక సూర్య):** రామన్న మండల కేంద్రంలో కామ్రేడ్ రవి నారాయణ రెడ్డి 118 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ



సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ చరిత్ర మనకు బోధిస్తుంది. సంస్కృతి మనలను ఏకం చేస్తుంది .పోరాటమే మన భవిష్యత్తును నిర్మిస్తుంది. అందుకే పోరాటం ఒకరోజు ఫలితం కోసం కారాదు శాశ్వత స్వేచ్ఛ కోసమే ఉండాలి అన్న నినాదాన్ని దోపిడీ పీడనులపై 80 ఏళ్ల క్రితమే తెలంగాణ రైతాంగాన్ని ఐక్యం చేసి విముక్తి మార్గాన్ని చూపిన సేనాని రావి నారాయణరెడ్డి. ఆయన పోరాట స్ఫూర్తితో సాదాసీదా కూలి జనం ఒక్కటై నిజాం రాజు పై చేసిన పోరాటంతో భూస్వాములు పట్టణాలకు పోయారు జాగీర్దారులు విధానం రద్దు అయిందిఊసాముల భూ కేంద్రీకరణ రద్దయింది అన్నింటికీ మించి తెలంగాణ రైతు బిడ్డలకు ఆత్మగౌరవంతో కూడిన స్వేచ్ఛ లభించింది. ఐక్క రైతు సాయుధ రైతాంగ పోరాటం తెలంగాణలో ప్రజారాజ్యం ఏర్పాటుకు దారి చూపింది అనేక రక్షణ హామీలు అమల్లోకి వచ్చాయి కానీ భారత యూనియన్ లో విలీనమైన 20 ఏళ్లలోనే మళ్లీ విపక్షం రూపం మారింది. దోపిడీ విధానం మారింది. దీనితో కడుపు మండి విద్యార్థి యువకులు మా ఉద్యోగాలు మాకు కావాలంటే మళ్లీ తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచారు అనేక వందల ప్రాణాలు పొయ్యాయి ఉద్యమం తర్వాత రాష్ట్రం రాలేదు కానీ మళ్ళీ అనేక హామీలు నిధులు రక్షణలు వచ్చాయి 20 ఏళ్లు గడిచిన సరికి మళ్లీ తెలంగాణలో అసంతృప్తి ఆందోళనలే నీళ్లు నిధులు నియామాపకాలు కోసం ప్రత్యేక రాష్ట్రం ఈ మారు అజెండా అయింది ఎటికేలీలకు 2014 జూన్ రెండవ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించింది అన్ని సమస్యలకు ఒక్క పరిష్కారం ఉన్నట్టుగా తెలంగాణ శకం ప్రారంభం అప్పటికి ఒక దశాబ్దం గడిచిపోయింది నీళ్లు నిధులు నియమాకాలు ఇంకా జనం ఆశించిన లక్ష్యాలు సాకారం కాలేదు పలు చోట్ల లక్ష్యాలు దారి తప్పిపోయాయి అందుకు కారణం అన్నింటి మితిమీరిన రాజకీయ చోష్యం తెలంగాణ ఏం కావాలన్నా దశ నిర్దేశాలలో నెలకొన్న అయోమయం అందుకే చరిత్ర మంచి పాటలు నేర్చుకుంటుంది బలమైన భవిష్యత్తు నిర్మాణం రాబోతున్న అంశాన్ని మరోసారి రుజువుతున్ అందుకే అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి విధానంతో ఏర్పాటు రాష్ట్రంలో ఇంకా వెనుకబడిన ప్రాంతాలకు మరింత వెనుకబడితుంటే రాజకీయ బలం ఉన్న నాయకుల ప్రాంతాలకి నీళ్లు నిధులు పరుగులు పెడుతున్నాయి అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి అనే అంశం నినాదాన్ని మారిపోతుంది. ఈ రకమైన విధానం తెలంగాణకు ఏ విధంగానూ మంచిది కాదు అని అన్నాడు సొంత భూమిని భూమిలేని పేదలకు తన సొంత భూమిని పంచిన ఘనత రావి నారాయణరెడ్డి అని జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంతు ,వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య ,రచ్చ యాదగిరి, గంగాపురం మల్లమ్మ, సిహెచ్ మల్లేశం, ఊటుకూరి కృష్ణ, పర్స సుదర్శన్ ,కళ్యాణ్, యాదయ్య, మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రావి నారాయణ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య

**మోత్కూరు, జూన్ 4(వార్తా వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన మాజీ పార్లమెంట్ సభ్యులు రావి నారాయణరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మి నర్సయ్య పిలుపునిచ్చారు. బుధవారం నాడు మోత్కూరు పట్టణంలోని కే.ఆర్. భవనంలో రావి నారాయణరెడ్డి 118వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి భారత కమ్యూనిస్టు పార్టీ ( సి.పి.ఐ) ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిర్వహించారుపాశికంటి లక్ష్మీ




నర్సయ్య మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి ఆంధ్ర మహాసభలో కొట్లాడి, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆధిపత్యం చేలాయిస్తున్న పెత్తందారులపై పోరు సాగించి పేద ప్రజల కోసం నిరంతరం పోరు సాగించిన ఏకైక వ్యక్తి రావి నారాయణరెడ్డి నే"నని అన్నారు. పెత్తందారులకు ,భూస్వాములకు,వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించి తన స్వగ్రామం బొల్లెపల్లి లోనూ తన సొంత భూమిని నిరుపేద ప్రజలకు పంచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పని వారాల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య ,మోత్కూరు పట్టణ శాఖ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య , సహాయ కార్యదర్శి గొలుసుల యాదగిరి, సీనియర్ నాయకులు తాడూరు లక్ష్మీ నర్సయ్య, బీసీ సంఘం మండల నాయకులు పెండ్యాల వెంకటేశ్వర్లు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగడపలో రెండు ఇళ్లలో చోరీ

**4 తులాల బంగారం 1.25 లక్షల నగదు అపహరణ**

**భయాందోళనలలో గ్రామస్తులు**

**మోత్కూరు, జూన్ 04 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన రెండు ఇళ్లలో చోరీలు కలకలం. రేపాయి. ఒకేరోజు రెండు ఇళ్లలో చోరీలుగా జరగడం గ్రామస్తులకు ఆందోళన గురిచేసింది. వివరాల్లోకి వెళితే ..కొండగడప గ్రామానికి చెందిన అంబటి లక్ష్మయ్య ఇంట్లో బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో గుర్తుతెలియని దొంగలు ఇంటి వెనుక భాగంలో నుంచి చొరబడి బీరువా తాళాలను పగలగొట్టి అందులో ఉన్నా 1,25,000 రూ....నగదు,, సుమారు 5 తులాల బంగారం దొంగలు ఎత్తుకెళ్లారని ఇంటి యజమాని అంబటి లక్ష్మయ్య కన్నీటి పర్యంతమైవుతూ విలేకరులకు తెలిపారు. బాధితులు లక్ష్మయ్య ఈ



ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు. అదేవిధంగా ఇదే గ్రామంలో మరొక వ్యక్తి తొంట అంజి కుమార్ ఇంట్లో దొంగలు పడ్డారు. తల్లి ఒంటరిగా ఉన్న ఆశలు చేసుకొని ఇంట్లో దొంగలు పడ్డారు. ఇంటి గడియలను కట్ చేసి లోపలికి ప్రవేశించిన దొంగలు ఆసరా పెన్షన్ దాచుకున్న వృద్ధురాలు సొమ్మును దొంగలు ఎత్తుకెళ్ళినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపారు. సమాచారం అందుకున్న మోత్కూరు పోలీసులు వెంటనే సంఘటన స్థలాలకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. క్లూస్ టీం ద్వారా ఆధారం సేకరించారు. వరుసగా రెండు చోరీలు గ్రామంలో గ్రామస్తులు గురైవుతున్నారు . ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కొరటికల్‌లో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**ఆత్మకూరు (ఎం), జూన్ 04(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో శ్రీ భవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు , సుశ్రుత గ్రామీణ



వైద్యుల సంఘం మండల నాయకులు శ్రీరాముల అత్రి ఆధ్వర్యంలో హబ్సిగూడ లోని నియో విజన్ కంటి ఆసుపత్రి వారి వైద్య బృందం సహకారంతో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీ భవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు శ్రీరాముల అత్రి మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రదానం అని పెద్దలు చెప్పిన మాట ప్రకారం ప్రతి ఒక్కరూ తమ నేత్రాలను జాగ్రత్తగా చూసుకోవాలని కంటి చూపు తేడా అనిపిస్తే వెంటనే నేత్ర వైద్యులను సంప్రదించాలని కోరారు . కన్న తల్లి లాంటి స్వంత ఊరి ప్రజలకు నా వంతు సేవలు అందించే ఉద్దేశ్యంతో నియో విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశానని తెలిపారు . గ్రామ ప్రజలు , మహిళలు, వృద్ధులు ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ కంటి వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు చేయించు కున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణు, సూర్య , నియో విజన్ కంటి ఆసుపత్రి సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి తుర్కపల్లి సమావేశాన్ని జయప్రదం చేద్దాం : యాస లక్ష్మారెడ్డి

**ఆత్మకూరు (ఎం), జూన్ 04(వార్తా వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తేది 06.06.2025 శుక్ర వారం నాడు తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో నిర్వహించే ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సభ విజయానికి మండల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వెళ్ళడానికి చేయాల్సిన ఏర్పాట్ల పై ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆలేరు అభివృద్ధియే ధ్యేయంగా నిరంతరం పని చేస్తూ తన జన్మదినోత్సవం సందర్భంగా ఆలేరు నియోజక వర్గ అభివృద్ధి సంక్షేమంలో భాగంగా రు.1500 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని అని ఆయన అన్నారు.






# భూ సమస్యలను పరిష్కరించుకోవాలి

### - మండల తాసిల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 04(వార్తా వేదిక సూర్య):** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవాలని మండల తాసిల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రేవనపల్లి ,జలాల్ పూ ర్, గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన హాజరై మాట్లాడారు . భూభారతితో రైతుల భూ సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని తెలిపారు. జలాల్ పూర్ లో 3, రేవనపల్లిలో 10 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వర రావు, ఎం ఆర్ ఐ గుత్తా వెంకటరెడ్డి, ఏ ఆర్ ఐ సత్యనారాయణ రెడ్డి, సర్వేయర్ సాయికుమార్, సౌజన్య, కరుణాకర్, మాధురి, మచ్చేందర్, నాయకులు మర్రి నర్సింహారెడ్డి, రావుల జంగయ్య, బండారు ప్రకాష్ రెడ్డి, గోదాస్ నరసింహ, సీతయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహొత్సవాలు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 04(వార్తా వేదిక సూర్య):**

మండలంలోని భీమనపల్లి గ్రామంలో బొడ్రాయి పోతరాజు ప్రతిష్ట కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో హవనం, యంత్ర ప్రతిష్ట, బొడ్రాయి



ప్రతిష్ట, పోతరాజుకు మైలలు తీయుట యంత్ర ధారణ కార్యక్రమాలు జరిగాయి. పోతరాజు ప్రతిష్ట, మహిళా భక్తులు బొడ్రాయికి జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కంటే రాములు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజిరెడ్డి, నాయకులు కందాల సత్తిరెడ్డి , కందాల రఘుమారెడ్డి, చిలువేరు శేఖర్, కంటే లింగం, కలుకూరి పాండు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలిస్తున్న కమీషనర్

**మోత్కూరు, జూన్ 04(వార్తా వేదిక సూర్య):**

మోత్కూరు పట్టణంలోని మెయిన్ రోడ్డు గుండా నడుస్తున్న రోడ్డు పనులను బుధవారం నాడు మున్సిపల్ కమీషనర్ కే.సతీష్ కుమార్ పరిశీలించారు. వర్షాకాలం వస్తునం దున రోడ్డు పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్ర



మంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వీరస్వామి పాల్గొన్నారు..

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 04/05/2025, బుధవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 22,04,444/-**

**శ్రీ స్వామి వారికి 1020 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 51,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,14,700/- |
| కైంకర్యములు | - | Nill |
| సుప్రభాతం. | - | 9,500/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,33,500/- |
| వ్రతాలు | - | 1,00,800/- |
| వాహన పూజలు | - | 8,100/- |
| VIP దర్శనం | - | 2,70,000/- |
| ప్రచారశాఖ | - | 21,090/- |
| పాతగుట్ట | - | 19,190/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 3,14,500/- |
| యాదఋషి నిలయం | - | 1,10,246/- |
| సువర్ణ పుష్పార్చన | - | 52,000/- |
| శివాలయం | - | 7,800/- |
| శాశ్వత పూజలు. | - | 40,000/- |
| పుష్కరణి | - | 700/- |
| ప్రసాదవిక్రయం | - | 9,33,170/- |
| లాకర్స్ | - | 340/- |
| అన్నదానం | - | 10,983/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | Nill |






www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను కలిసిన వనం హర్షిని చంద్రశేఖర్

**రామన్నపేట, జూన్ 04(వార్తా వేదిక సూర్య):** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను బుధవారంమాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం హర్షిని చంద్రశేఖర్ గాంధీభవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో యువజన కాంగ్రెస్ లో పని చేసిన వాళ్లకు నామినేటెడ్ పదవులలో అవకాశాలు ఇవ్వాలని వారిని కోరడం జరిగింది.

## భూ సమస్యల పరిష్కారానికి కృషి

**మోత్కూరు, జూన్ 4(వార్తా వేదిక సూర్య):** భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారానే భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ పి.జ్యోతి కోరారు. బుధవారం మండలంలోని అనాజిపూరం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు చేసుకోవాలని..వాటిలో తమ పరిధిలో ఉన్న



వాటిని వెంటనే పరిష్కరిస్తామని , త్రీవ సమస్యలు ఉన్న వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.యాదయ్య, డిప్యూటీ తహశీల్దార్ ఉపేందర్, ఆర్.ఐ.సుమన్, శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్ దాసరి వీరన్న తదితరులు పాల్గోన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే

**మోత్కూరు, జూన్ 4(వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల సమస్య పరిష్కారం కానుందని తుంగ తుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం నాడు అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామ పంచాయతీ ఆవరణంలో ఏర్పాటుచేసిన భూభారతి



రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ భూముల సమస్యలను భూభారతి ద్వారా పరి ష్కారం చేసుకోవచ్చని రైతులకు సూచించారు. గత ప్రభుత్వాలు రైతుల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని పేద ప్రజల సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## రావి నారాయణరెడ్డి పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం

**వలిగొండ, జూన్ 4 (వార్తా వేదిక సూర్య):** నేటి యువతరానికి స్వర్గీయ రావి నారాయణ రెడ్డి పోరాట స్ఫూర్తి ఆదర్శం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో స్వాతంత్ర సమరయోధులు,




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు స్వర్గీయ రావి నారాయణ రెడ్డి 118 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆనాడు జరిగిన దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని, బడుగు బలహీన వర్గాల వారికి ఆయన ఎంతో మేలు చేశారని,నేటి యువతరానికి ఆయన ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపాక యాదయ్య, సల్వాద్రి రవీందర్, బొడిగ సుదర్శన్, మచ్చ లక్ష్మీనారాయణ, కనకపోయిన ఆంజనేయులు, తాల్క యాదగిరి, ఎడవెల్లి వేమన్న, పారుపల్లి నరసింహ, చొప్పరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**వలిగొండ జూన్ 4 (వార్తా వేదిక సూర్య):** రైతులు భూసమస్యల పరిష్కారానికి నిర్వహించే భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగారం, చిత్తపురం గ్రామాలలో రెండవ రోజు సదస్సులు నిర్వహించారు, నాగారంలో కొనసాగుతున్న భూభారతి సదస్సులో కలెక్టర్ పాల్గొని రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకొని వారు ఇచ్చిన సందేహాలను, దారకాస్తులను స్వీకరించి సదస్సుల అనంతరం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పరిష్కారం చేస్తామని అన్నారు. రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించడానికే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తుందని అన్నారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రెండవరోజు సదస్సులు రెండు గ్రామాలలో రైతుల ద్వారా నాగారంలో 15, చిత్తపురంలో 2 ఆర్జీలు వచ్చాయి. ఈ



కార్యక్రమం లో తహశీల్దార్ దశరథ, డిప్యూటీ తహశీల్దార్ పల్లవి, రెవెన్యూ అధికారులు మనోహర్, కర్ణాకర్ రెడ్డి, నాగేష్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మునిపంపుల గ్రామాభివృద్ధిలో కామ్రేడ్ యాదమ్మ పాత్ర మరువలేనిది

### సిపిఎం మండల కార్యదర్శి బోడుపల్లి వెంకటేశం

**రామన్నపేట, జూన్ 04(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామ అభివృద్ధిలో మాజీ ఎంపీటీసీ గోకారం యాదమ్మ కృషి మరువరానిదని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. బుధవారం గ్రామ సిపిఎం నాయకురాలు, మాజీ ఎంపీటీసీ గోకారం యాదమ్మ 9వ వర్ధంతి సందర్భంగా స్మారక స్థూపం వద్ద పార్టీ గ్రామ నాయకులతో కలసి జోహార్లు అర్పించిన అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం చేసే పోరాటాల్లో చురుకుగా పాల్గొని మహిళలను చైతన్యం చేయడంలో




యాదమ్మ పాత్ర కీలకం, లక్ష్మాపురం నుండి మునిపంపులకు ఏటీ కాల్వ కోసం పోరాడి ఫలితం సాధించడం జరిగిందన్నారు. ఎంపీటీసీగా గ్రామాభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని యాదమ్మ మరణం సిపిఎం ప్రజా పోరాటలకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమారులు గోకారం రవి, ప్రభాకర్,సిపిఎం గ్రామ శాఖ నాయకులు తాళ్లపల్లి జితేందర్, జోగుల శ్రీనివాస్, తొలుపునూరి చంద్రశేఖర్, గునుగుంట్ల సత్తయ్య, ఎండీ మైనొద్దీన్, భూడిద బిక్షం, జంపాల ఉమాపతి, గంటెపాక శివ కుమార్, బత్తిని సందీప్,కునూరు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నుంచి ఆరే శ్రీను, నీల ఉప్పలయ్యలు తొలగింపు

### - ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు భీమయ్య

**మోత్కూరు, జూన్ 04(వార్తా వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలోని ముదిరాజ్ చెందిన కులానికి చెందిన ఆరే శ్రీను, నీల ఉప్పలయ్య లను ముదిరాజ్ కులస్తులకు వ్యతిరేక విధానాలను చేస్తున్నందున మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నుంచి సభ్యత్వాలు తొలగిస్తున్నట్లు మత్స్య పారిశ్రామిక సంఘం సొసైటీ అధ్యక్షులు మన్నె భీమయ్య బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు పట్టణంలో ముదిరాజ్ కులాలంతా ఒకటై చేపల మార్కెట్ పెట్టుకొని నిర్వహిస్తుండగా మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులై ఉండి ఇతర ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తికి మరోక చేపల మార్కెట్" ను పెట్టించి గత ఏడాది నుంచి స్థానిక ముదిరాజ్ కులస్తులను త్రీవ ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు.సంఘం వ్యతిరేక విధానాలను పాల్పడుతున్న వారిద్దరిని సంఘం నుంచి సభ్యతాలు తొలగిస్తున్నట్లు చెప్పారు. ఇక నుండి శ్రీను, ఉప్పలయ్య లకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి గాని,,ముదిరాజ్ సంఘానికి ఏలాంటి సంబంధం లేదని భీమయ్య స్పష్టం చేశారు.

## మోటకొండూరు వాసి బొబ్బల జ్యోతికి గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్డీ డిగ్రీ ప్రదానం

**మోటకొండురు/వార్తా వేధిక సూర్య:** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరా బాద్‌లో నిర్వహించిన 13వ స్నాతకోత్సవ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలానికి చెందిన బొబ్బల జ్యోతి తండ్రి బొబ్బల లక్ష్మారెడ్డి కి తెలంగాణ




రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ప్రతిష్టా త్మక డాక్టరేట్ (ఫి హెచ్ డి) డిగ్రీ ప్రదానం చేయడం జరిగింది. భౌతిక శాస్త్రంలో ఆమె చేసిన పరిశోధనలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి జర్నల్స్‌లో విశేష గుర్తింపు పొందాయి. "క్యారెక్టరైజేషన్ ఆఫ్ మెటీరియల్స్ యూజింగ్ ముల్లర్ మెట్రిక్స్ ఫార్మాలిజం అండ్ స్టోక్స్ వెక్టార్స్" అనే అంశంపై ఆమె చేసిన పరిశోధనల దృష్ట్యా ఈ గౌరవప్రదమైన పీహెచ్డీ డిగ్రీని ఆమెకు జే ఎన్ టి యు



అందజేసింది.ఆమె సాధన యువ శాస్త్రవేత్తలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ ఘనతకు గాను ఆమెకు కుటుంబ సభ్యులు, గురువులు, సహచరులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



## క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతకు 50వేల ప్రైజ్ మనీ అందజేత

**రామన్నపేట, జూన్ 04(వార్త వేదిక సూర్య):** రామన్నపేట పట్టణంలో గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. ఫైనల్ విజేత మండ లంలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన స్పాన్సర్ టీమ్‌కి గరిక ఫౌండేషన్ వ్యవస్థాపకులు గరిక సత్యనారా యణ రూ.50,000/-వేల రూపాయల ప్రైజ్ మనీ అందజేశారు. ద్వితీయ బహుమతి రామన్నపేట పట్టణానికి చెందిన క్రికెట్ టీంకు రూ.25,000/-వేల రూపాయల ప్రైజ్ మనీ అంద జేశారు.ఈ కార్యక్రమంలో వివిధ క్రికెట్ టీంల క్రీడాకారులు, అభిమానులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభం నవగ్రహాలు వీరభద్రుడు, పార్వతి, కాలబైరవుడు, జంట నాగుల విగ్రహాల ఊరేగింపు



**మోత్కూరు,జూన్ 4(వార్తా వేదిక సూర్య):** శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో నూతనంగా ప్రతిష్ఠించనున్న నవగ్రహాలు,వీర భద్రుడు,కాలబైరావుడు,పార్వతి,జంట నాగుల విగ్రహాలు ఈ నెల 5న ఉదయం 9 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి మెయిన్ రోడ్డు గుండా ఉరేగుంపుగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు తీసుకెళ్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బుధవారం నాడు గుండగోని రామచంద్రు గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విగ్రహాల ఊరేగింపులలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటికొక్కరు బిందేడు నీళ్లు పోయాలని కోరారు.

## మొబైల్ చోరీ: విచారిస్తున్న పోలీసులు

**మోత్కూరు: జూన్ 04 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలోని సుందరయ్య కాలనీలో బుధవారం (సుమంగళి ఫంక్షన్ హాల్) ఎదురుగా మధ్యాహ్నం ఓ ఇంట్లో మొబైల్ చోరీకి గురైంది . వివరాల్లోకి వెళితే... సుందరయ్య కాలనీలో నివాసం ఉంటున్న గుడిపాటి కళ్యాణి అనే మహిళ ఇంటి ఆవరణంలో సుమారు 30 వేల విలువ గల సెల్ ఫోన్ పోయింది. ఈ విషయాన్ని మోత్కూర్ పోలీసులకు బాధితురాలు తెలియజేయగా ఈ ఘటనపై పోలీసులు సంఘటన చేరుకొని త్వరలో నిందితుని గుర్తించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బాధితురాలు తెలిపారు.

## సంజీవరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మత్స్యగిరి

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి జన్మదిన సంద ర్భంగా ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యూత్



మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలని మండల ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకున్నట్లు తెలిపారు

## విద్యా హక్కు చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో 25 % సీట్లు అమలు చెయ్యాలి

### మేకల బాలు యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ.



**భువనగిరి/వార్తా వేధిక సూర్య:** విద్యా హక్కు చట్టం 2009లోని సెక్షన్ 121C ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25శాతం సీట్లను కేటాంచాలి.

కేంద్రం రూపొందించిన విద్యా హక్కు చట్టం 2009 అమల్లోకి వచ్చినప్పటికీ రాష్ట్రంలో ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేకపోతుం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలి, ఈ చట్టము అమలు చెయ్యక పోవడం వల్ల ఏంతో మంది అర్హులైన పేద కుటుంబంలోనీ పిల్లలు విద్యకు నోచుకోవడం లేదు, అట్లనే ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను కూడా ప్రభుత్వాలు దృష్టికి తీసుకోనీ అరికట్టాలి.పాఠశాలల సమ్మర్ సెలవులు ముగుస్తున్న సంధర్బంగా, ప్రభుత్వం ఆలోచన చేసి రాష్ట్రంలో ఉన్నా విద్యార్థులకు తగిన న్యాయం చేస్తు,ప్రభుత్వ బడులను ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను జాయిన్ చేయవలసిందిగా కోరుతూ ఒక స్వచ్ఛమైన విద్యను విద్యార్థులకు అందించాలి.

## సుద్దాల అశోక్ తేజకు అభినందనలు తెల్పిన పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు నేత

**ఆత్మకూరు (ఎం), జూన్ 04(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం),మండలం పట్టణ సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు నేత మాట్లాడుతూ.. వారి కలం వారి గళంస్వరాష్ట్ర ఉద్యమ భాస్వరం. వారి ఆట వారి పాట పోరాటాలకు రాచబాట. అటువంటి తొమ్మిది మంది కవులు, కళాకారులు, సాహితీవేత్తలలో మన పద్మశాలి ముద్దు బిడ్డ



సుద్దాల అశోక్ తేజ కూడా ఒక్కరు కావడం గర్వ కారణం,తెలంగాణ ఉద్యమంలో ప్రజల గుండెల్లో నిలిచిన సుద్దాల అశోక్ తేజ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున రూ. కోటి నగదు పురస్కారం రాష్ట్ర ప్రజల తరపున గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోవడం గర్వకారణం,వారికి పద్మశాలి సంఘ తరపున శు భాకాంక్షలు,శుభాభినందనలు తెలిపారు.






## డిప్యూటీ సీఎం మరియు రోడ్డు భవనాల శాఖ మంత్రిలను కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్


**దేవరకొండ,జూన్ 4(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం లోని పెండ్లిపాకల రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు కేటాయించి సత్వరమే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, దేవరకొండ నియోజకవర్గంలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ని, ఆర్ అండ్ బీ శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు



నాయక్ వారితో పాటు డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రామవత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జూన్ 4(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ బంజారా కాలనీకి చెందిన అంకూరి రమేష్ నాగమణి వివాహానికి హాజరై వారిని ఆశీర్వదించిన మాజీ దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ పాల్గొని వధువు వదలను ఆచరించినారు



కార్యక్రమంలో బి త్ఎస్ ఎస్సి సెల్ చందంపేట మండల అధ్యక్షులు తరి గోవర్ధన్ వివిధ మండల నాయకులు అందుగుల సైదులు కొమ్ము ఉదయ్ కుమార్ చాట్ల ప్రశాంత్ ముదిగొండ ఎల్లేష్ కుక్కల మల్లయ్య ఎర్ర రాజు దామోదర్ జాషువా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిట్యాల జాతీయ రహదారి 65 పై ఓవర్ బ్రిడ్జి వనిపాకల రోడ్డు హై స్కూల్ దగ్గర్లో రెండో అండర్ పాస్ కోసం అధికారులతో పరిశీలించిన బిజెపి నాయకులు

**చిట్యాల, జూన్ 4(వార్తా వేదిక సూర్య):**
చిట్యాల పట్టణంలో జాతీయ రహదారి మరో నాలుగు ఐదు రోజుల్లో పోలీస్ స్టేషన్ నుండి యస్. బి. ఐ బ్యాంకు వరకు పై ఓవర్ బిర్జి పనులు ప్రారంభం కాబోతున్నందున



ఈరోజు చిట్యాల జాతీయ రహదారి 65 పై ఓవర్ బ్రిడ్జి వనిపాకన రోడ్డు హై స్కూల్ దగ్గర్లో రెండో అండర్పాస్ కోసం ఇంజనీర్ ప్రవీణ్ గారితో చిట్యాల పట్టణ బిజెపి నాయకులు బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్ బిజెపి చిట్యాల పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి జయారపు రామకృష్ణ చిట్యాల పట్టణ నాయకులు కందాటి చంద్రారెడ్డి అమరోజ్ కిట్టు తదితరులు పరిశీలించడం జరిగింది.

## గుండ్రాంపల్లి ఎంప్లాయిస్ వెల్ పర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రెడపాక యాదయ్య

**చిట్యాల, జూన్ 4(వార్తా వేదిక సూర్య):** చిట్యాల మండలం గుండ్రాంపల్లి ఎంప్లాయిస్ వెల్ పర్స్ నూతన అధ్యక్షునిగా ఎడపాక యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మారుపాక అంజయ్య. ప్రధాన కార్యదర్శి గరిషే అంజయ్య. పంతంగి వెంకటేశం. దుబ్బ శివలింగం పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు రెడ్డపాక యాదయ్య మాట్లాడుతూ నాకు అప్పచెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి



గుండ్రాంపల్లి ఉద్యోగులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. అనంతరం మాజీ అధ్యక్షుడు మారుపాకల అంజయ్యకు శాలువాతో సత్కరించడం జరిగింది.

# సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు

### ఆ పార్టీలకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం
### శిక్షణ తరగతులలో జూలకంటి రంగారెడ్డి

**దేవరకొండ, జూన్ 4(వార్తా వేదిక సూర్య):**
ప్రజా సమస్యలు గాలికి వదిలేసి రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు పాకులాడుతున్నాయని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నల్గొండ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం మత విద్వేషాలను సృష్టిస్తుందని ఆరోపించారు. కాశ్మీర్లో పర్యటకులపై దాడి చేసి 27 మంది పర్యాటకులను చంపిన 4 గురు ఉగ్రవాదులను ఇంతవరకు పట్టుకోలేదని విమర్శించారు .పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి ఏదో సాధించినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. దేశ ప్రజలందరూ యుద్ధం చేయాలని కోరుకుంటుంటే ట్రంపు చెప్పాడని యుద్ధాన్ని ఆపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దీనికోసం యుద్ధం ఎందుకు ఆపారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. యుద్ధంలో జరిగిన సంఘటనపై




దేశ ప్రజలకు వివరించాల్సిన అవసరం ప్రధాని మోడీపై ఉందని చెప్పారు. ఆ విషయాన్ని పార్లమెంటు సమావేశ నిర్వహించి పార్లమెంటు వేదికగా దేశ ప్రజలకు వివరించాలని కోరారు. యుద్ధంపై అఖిలపక్షం సమావేశం నిర్వహించాలన్నారు. బీహార్ లో బిజెపి కూటమి గెలిపించుకునేందుకు మోడీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడని దానికోసం యుద్ధాన్ని వాడుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఆరు పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని కానీ అధికారంలోకి వచ్చాక ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. 6 గ్యారంటీలలో రైతుబంధు, రైతు భరోసా, మహాలక్ష్మి, నిరుద్యోగ భృతి, ఆసరా పెన్షన్ పెంపు వంటి హామీలు అమలు కావటం లేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు మంత్రివర్గ కూర్పును పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ లోనే కుమ్ములాటలు సాగుతున్నాయని, అదే కుమ్ములాటలు ప్రతిపక్ష పార్టీలో కూడా కొనసాగుతుందని చెప్పారు. అదేవిధంగా బిజెపి పార్టీ ఎంపీలు ఎమ్మెల్యేలు ఎవరికి వారే వ్యవహరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న పార్టీలకు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని, ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా ఆధ్వర్యంలో భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ శక్తి ఎర్రజెండాకు మాత్రమే ఉందని తెలిపారు. గ్రామస్థాయిలో ఉద్యమాలు జరిపి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. అనంతరం మొదటి క్లాసుగా శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై తాటా రమేష్ బోధించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రిన్సిపాల్ గా ఉన్న ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, లక్ష్మీనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ, మిర్యాలగూడ డివిజన్‌లో శిశు మరణాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష

### ఒక శిశువుని కాపాడడం వల్ల ఒకరి జీవితాన్ని రక్షించిన వారమౌవుతాం
### శిశు మరణాలు తగ్గించడంలో వైద్యాధికారులు, ఆశ అంగన్వాడీ ల బాధ్యత ఎక్కువగా ఉంటుంది
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, జూన్ 4(వార్తా వేదిక సూర్య):**
శిశు మరణాలు తగ్గించడాన్ని వైద్య ఆరోగ్య ,మహిళా శిశు సంక్షేమ, అనుబంధ శాఖలు సవాల్ గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ విషయంలో అన్ని శాఖలు,వారి ప్రతినిధులు చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. శిశు మరణాలను తగ్గించేందుకు ఆస్కారమున్న ప్రతి కేసు విషయంలో మొదటి నుండి కృషి చేయాలని, ఒక శిశువుని కాపాడడం వల్ల ఒకరి జీవితాన్ని రక్షించిన వారమవుతామని అన్నారు. ఈ బాధ్యతను ఒక ఉద్యోగిగా కాకుండా, ఒక మనిషిగా ఇతరుల ప్రాణాలు రక్షించే అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావించి పని చేయాలని చెప్పారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నల్గొండ, మిర్యాలగూడ డివిజన్ల లో సంభవించిన శిశు మరణాల పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...శిశు మరణాలను తగ్గించేందుకు మహిళ గర్భం దాల్చినప్పటి నుండి శిశువు పుట్టిన తర్వాత ఒక సంవత్సరం వరకు

నిరంతరం పరీక్షలు నిర్వహిస్తూ, పర్యవేక్షిస్తూ తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు.మొదటి కానుపుకే కాకుండా రెండు, మూడు ఎన్ని కాన్పులైనా సరే తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో శిశు మరణాలు సంభవించకుండా ఉండేందుకుగాను జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని, ప్రత్యేకించి శిశు మరణాలు తగ్గించడంలో వైద్యాధికారులు, ఆశ అంగన్వాడీ ల బాధ్యత ఎక్కువగా ఉంటుందని,సాధ్యమైనంత వరకు శిశు మరణాలు లేకుండా చూసుకోవాలని అన్నారు.



ఎక్కడైనా కుటుంబ సమస్యలు ఉన్నట్లయితే ఈ కేసులను సిసిఎంబి,టిఫ్ఫా పరీక్షలకు పంపించాలనితెలిపారు.

భవిత కేంద్రాల ద్వారా మానసిక వైకల్యం కలిగిన , విభిన్న సామర్థ్యాలు కలిగిన పిల్లలకు అందించే సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలో సుమారు 700 మంది పిల్లలు మానసిక వైకల్యంతో బాధపడుతున్నారని, జన్యుపరమైన లోపాల వల్ల కొంతమంది మానసిక వికలాంగులుగా జన్మిస్తే, మరికొందరు పుట్టిన తర్వాత వైకల్యం , మానసిక వైకల్యం, ఇతర వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన భవిత కేంద్రాల ద్వారా వారి మానసిక వైకల్యానికి చికిత్స అందించడంతో పాటు, వారిని అందరిలా తీర్చిదిద్దడంలో భాగంగా భవిత కేంద్రాల నిర్మాణం చేపట్టడం జరిగిందని, జిల్లాలో ప్రతి మండలానికి ఒక భవిత కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, మానసిక వికలాంగుల వికలాంగతను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, వారి ప్రత్యేక అవసరాలు దృష్టిలో పెట్టుకుని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. గర్భధారణ సమయంలోనే కొన్ని లోపాలు ఉంటున్నాయని, మానసిక వైకల్యంతో పుట్టిన వారి మానసిక వికాసానికి చికిత్స చేయడం ఒక ఎత్తయితే, అసలు వారు ఇలాంటి మానసిక వైకల్యానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత వైద్య ,శిశు సంక్షేమ శాఖల పై ఉందని అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థి దశ నుండి విద్యార్థినులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. జూన్ 12 నుండి జిల్లా వ్యాప్తంగా ఒక షెడ్యూల్ ను స్పందించి ఈ షెడ్యూల్ ప్రకారం ఆశ ,అంగన్వాడీ, సైన్సు టీచర్లు పాఠశాలల్లోని విద్యార్థినిలకు అవగాహన కల్పించాలని చెప్పారు . శుక్రవారం లోగా జాబితా తయారు చేసి సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్

నల్గొండ, మిర్యాలగూడ డివిజన్ల లో సంభవించిన శిశు మరణాలపై కేసుల వారీగా సమీక్ష నిర్వహించారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఏరియా ఆస్పత్రిల కో-ఆర్డినేటర్ డాక్టర్ మాత్రు నాయక్ ,డీఈఓ ,డిప్యూటీ డి ఎం హెచ్ వో లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# డీఈఓకు వినతి పత్రం సమర్పించిన టీయూడబ్ల్యూజే, (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి

**నల్లగొండ,జూన్ 4(వార్తా వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వారి పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని, పియూడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, జర్నలిస్టు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం డీఈవో బిక్షపతికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన డిఈఓ మాట్లాడుతూ.. అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇప్పించేందుకు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అమలయ్యేందుకు కృషి చేస్తానని డిఇఓ హామీ ఇచ్చారు. ఏదైనా పాఠశాల యజమాన్యం వినకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

వెంటనే ప్రొసీడింగ్ ఇవ్వాలని అధికారులను వెంటనే ఆదేశించారు. డీఈఓ కు వినతి పత్రం సమర్పించిన వారిలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు మాదరి యాదగిరి, జిల్లా నాయకులు పులిమామిడి మహేంద్ర రెడ్డి, టౌన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, జర్నలిస్టులు గంగాధర్ వెంకటేశ్వర్లు, సోమ



చంద్రశేఖర్, జిల్లా యాదయ్య, అంజయ్య, అశోక్, తెలుగ మల్ల దశరథ, రాంప్రసాద్, ఊర రమేష్ తదితరులు ఉన్నారు.





# గ్రామాలలోని రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,జూన్ 4(వార్తా వేదిక సూర్య):** అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు .భూ భారతి చట్టం అమలులో భాగంగా ఈ నెల 3 నుండి 20 వరకు జిల్లాలోని అన్ని రెవిన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని, రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఈ సదస్సులో సాదా బైనామాలు, పెండింగ్ మ్యుటేషన్‌లు, సక్సేషన్స్ విస్తీర్ణంలో తప్పొప్పుల సవరణ,భాగ పంపిణీ ,తదితర అన్ని రకాల సమస్యలు పరిష్కరించుకోవచ్చని, అందుకే ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే విషయాలను రెవిన్యూ అధికారులు ప్రత్యేకించి తహసీల్దార్ ముందుగానే ఆయా గ్రామాలలో టాం, టాం వేయించి ప్రజలందరికీ తెలియజేయాల్సిందిగా కోరారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం వెలమ గూడ లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించదమే కాకుండా, వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం, సమాధానాలను తెలియజేశారు. సుమారు 70 వరకు దరఖాస్తులు సమర్పించగా, వీటిలో సాదా బైనామాలు, పెండింగ్ మ్యుటేషన్లు , సక్సేషన్ల కరెక్షన్ ,భాగ పంపిణీ, శివాయ్ జమేదార్, పట్టా పాస్ బుక్ లో తప్పుల సవరణకు సంబంధించి ఎక్కువగా వచ్చాయి. సదస్సుకు వచ్చిన రైతులు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ పాసుబుక్ లలో ఏవైనా తప్పులు ఉంటే సవరించుకోవచ్చుని, చిన్నచిన్న పొరపాట్లను సరిదిద్దుకోవచ్చని తెలిపారు.

లావుణి పట్టా భూములు పట్టా చేయడం కుదరదని, అదేవిధంగా ప్రభుత్వ భూములు కొన్న వారికి రెగ్యులరైజేషన్ చేయడం జరగదని, జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వాటిని మాత్రమే రెవెన్యూ సదస్సులలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఇనాం భూముల ఓ ఆర్ సి,డాక్యుమెంట్లు లేని భూములు తదితర భూముల గురించి తెలిపారు. రైతులు తప్పనిసరిగా వారి భూమికి సంబంధించిన కాగితాలను కలిగి ఉంటే సులభంగా పట్టా అవుతుందని ,పట్టాలు పొందడం వల్ల రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే లాభాలన్నింటినీ పొందవచ్చని, ప్రత్యేకించి రైతు బంధు, రైతు బీమా, బ్యాంకు రుణాలు వంటివి తీసుకోవచ్చని తెలిపారు.

రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని వారికి సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్,పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు ,ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి,హాబీబ్ అలీ, తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్న పోలీసులు

**చౌటుప్పల్, జూన్ 04(వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద బుధవారం తెల్లవారుజామున పెట్రోల్ మొబైల్ –I జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా వచ్చిన అశోక్ లేలాండ్ వాహనం ను చెక్ చేయగా అందులో ఐదు ఎద్దులు బంధించి ఉండడం గమనించి ఆటోను స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లుగా ఎస్ఐ నర్సిరెడ్డి తెలిపారు. జనగాం నవ పేట మార్కెట్లో కొనుగోలు చేసిన పశువులను హైదరాబాదు లోని తుక్కుగూడకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోని డ్రైవర్ ఎండీ . ఉమర్, మరో వ్యక్తి ఎండీ ముజాయిద్‌లను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

### మరో ముగ్గురికి గాయాలు

**చౌటుప్పల్, జూన్ 04(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ క్రాస్ రోడ్ వద్ద బుధవారం సాయంత్రం హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న రెండు కార్లను వెనుక నుండి వేగంగా



వచ్చిన లారీ కార్లను ఢీకొట్టడంతో ఒక కారులో ప్రయాణిస్తున్న సికింద్రాబాద్‌కు చెందిన నరిశెట్టి శ్రావణి (29) కారులో ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడి మరణించింది. ప్రమాదానికి గురైన కారులో ముగ్గురు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని కారులో నుండి మృతదేహాన్ని జెసిబి సహాయంతో బయటకు తీసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని జర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు. జాతీయ రహదారిపై ప్రమాదం సంభవించడంతో జామ్ అయిన ట్రాఫిక్ ను పోలీసులు క్లియర్ చేశారు.



ప్రమాదంలో మరణించిన శ్రావణి (ఫైల్ ఫోటో)

## ఆగి ఉన్న లారీని అదుపుతప్పి ఢీకొన్న ట్రావెల్ బస్సు

### ట్రావెల్ బస్సు డ్రైవర్‌తో పాటు ప్రయాణికురాలు అక్కడికక్కడే మృతి..

### బస్సులో ఉన్న మరో 18 మందికి గాయాలు


**చౌటుప్పల్, జూన్ 04(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని కైతాపురం గ్రామ సమీపంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున ఆగి ఉన్న కంటైనర్ లారీని వెనక నుండి ట్రావెల్ బస్సు ఢీకొన్న ప్రమాదంలో ట్రావెల్ బస్సు క్యాబిన్ పూర్తిగా ధ్వంసం కాగా డ్రైవర్ తో పాటు మరో ప్రయాణికురాలు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించగా మరో 18 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఎస్సై నర్సిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శివాంజలి ట్రావెల్స్ బస్సు విజయవాడ నుండి 38 మంది ప్రయాణికులతో హైదరాబాదుకు బయలుదేరి వెళుతూ చౌటుప్పల్ మండలంలోని కైతాపురం గ్రామ సమీపంలో ఎలాంటి హెచ్చరికలు లేకుండా రోడ్డుపై



నిలిపిన కంటైనర్ లారీని వేగంగా వెళ్తున్న ట్రావెల్ బస్సు అదుపుతప్పి వెనక నుండి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రావెల్ బస్సు డ్రైవర్ ప్రకాశం జిల్లా కు చెందిన మేడపాలి కొండల్ రావు (41), ప్రకాశం జిల్లా పొన్నలూరి మండలం, పరుచూరి వారి పాలెం కు చెందిన దెందాబోయిన గోవిందమ్మ (47) లు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించగా ట్రావెల్ బస్సులో ఉన్న మరో 18 మంది ప్రయాణికులు గాయపడ్డారు. గాయపడిన వారందరూ చికిత్స నిమిత్తం హైదరాబాదులోని వివిధ ఆసుపత్రులలో చేరి చికిత్స పొందుతున్నారని, మృత దేహాలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతురాలు గోవిందమ్మ కుమారుడు మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ నర్సిరెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదం వల్ల జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోగా పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని క్లియర్ చేశారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను సన్మానించిన ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్

**నల్లగొండ,జూన్ 4(వార్తా వేదిక సూర్య):** నల్లగొండ పట్టణంలోని మనోరమ హోటల్ లో నిర్వహించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆత్మీయ సన్మాన సమావేశం కు హాజరై నూతన ఎమ్మెల్సీని పూల బొకే శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భగవాన్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ మరియు నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ నాయక్, బి సి రాజ్యాధికార సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్.








# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు..

### అనర్హులు, పైరవీకారులు ప్రభుత్వ పథకాలు పొందితే క్యాన్సల్ చేయిస్తా...

### పేదల సొంతింటి కల సహకారం చేసేందుకే ఇందిరమ్మ ఇండ్ల పథకం

### లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, జూన్ 04(వార్తా వేదిక సూర్య):**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సొంత ఇంటి కల సహకారం చేసేందుకు గాను ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొని రావడం జరిగిందని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు . చౌటుప్పల్



మండలం దామెర గ్రామంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపూర్ మండలాలలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు లతో కలిసి ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లడుతూ నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి దశలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆలస్యమైన విడతలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత మాపై ఉందన్నారు.

గత ప్రభుత్వం పదేండ్ల కాలంలో తమ పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలను అందజేశారు తప్ప అర్హులైన పేదలను పట్టించుకోలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. అనర్హులు, పైరవీకారులు ప్రభుత్వ పథకాలను పొందితే వాటిని కాన్సల్ చేయించడం జరుగుతుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి స్టీలు, సిమెంట్ యాజమాన్యంతో మాట్లడి తక్కువ ధరకు సిమెంటు, స్టీల్ అందించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. స్టీలు, సిమెంటు ధరలు పెరిగిన విషయాన్ని జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి తనను ఎమ్మెల్యేగా రెండోసారి భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత పరంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంటి స్థలాలు లేనివారికి కూడా ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టించడం జరుగుతుందని తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. మొదటి ప్రాధాన్యతగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి ఉండి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే ప్రతి పేద వారు అతి తొందరగా బేస్మెంట్ పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల సహాయం పొందాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న వెంటనే ప్రభుత్వం మీ ఖాతాల్లో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. తదుపరి బేస్మెంట్ వాల్స్, పై కప్పు కు ప్రభుత్వం ద్వారా మిగతా డబ్బులను పేదలకు



అందజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మంచి రోజులు ఉన్నాయని ప్రతి ఒక్క లబ్ధిదారులు అతి తొందరగా ముందుగా బేస్మెంట్ పూర్తి చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నారాయణపురం సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పాశం సంజయ్ బాబు, బత్తుల విప్లవ కుమార్, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, బొడిగ అరుణ బాలకృష్ణ, కొయ్యడ సైదులు గౌడ్, ఎండి హన్ను, గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, వీరమల్ల భానుమతి వెంకటేశం తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కుమ్మరి వృత్తిని కాపాడాలి : ఎమ్మెల్సీ నెలికంటి సత్యం

**చౌటుప్పల్, జూన్ 04(వార్తా వేదిక సూర్య):**
కుమ్మరి వృత్తిని ప్రభుత్వం కాపాడాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో కుమ్మరి వృత్తిదారులు చేస్తున్న కుండల పరిశ్రమను బుధవారం ఎమ్మెల్సీ సత్యం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుమ్మరులు మట్టి పరికరాలు తయారు చేసుకోవడానికి ప్రభుత్వం సహకారం అందించాలని,

కుమ్మరి మృతి దారులకు 100 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి కుండలు తయారు చేస్తున్న వృత్తిదారులను ఆదుకోవాలని కోరారు. మట్టి పరికరాలు తయారు చేస్తున్న కుమ్మరి వృత్తికి స్థలాలు లేవని, ప్రతి గ్రామానికి రెండు ఎకరాల భూమి కేటాయించిన ట్లయితే కుండలు కాల్చుకోవడానికి, వాముల నిర్మించుకొని షెడ్లు వేసుకుని చేసుకోవడానికి అవకాశం



ఉంటుందని పాటరి ట్రైనింగ్ సెంటర్లు పెట్టి గృహపకరణాలు తయారు చేసుకోవడానికి శిక్షణ ఇచ్చి ఈ కుటీర పరిశ్రమకు ప్రభుత్వ సహకారం అందించినట్లయితే కుమ్మరి వృత్తిదారులు, యువకులు నేర్చుకునే అవకాశం ఉందని, చెరువులో ఉన్న మట్టిని ప్రభుత్వమే అందించాలని, భేషరతుగా మట్టి తీసుకొచ్చుకోవడానికి అవకాశం ఇవ్వాలని కుమ్మరులు కోరారు.

వృత్తి పరికరాలు అధునాతనమైనవి వచ్చినందున సబ్సిడీతో పరికరాలు అందించాలని, మట్టి పరికరాలు తయారు చేస్తున్న కుమ్మరులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ సత్యం వెంట సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, రొండి నరసింహ, టంగుటూరి రాములు, ఎస్ ఏ రహమాన్, దాసరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





## అందరి సహకారంతో ఐకమత్యంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ధ్యాన మందిరం కొనసాగించాలి

### -ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల,జూన్ 04(వార్తా వేదిక సూర్య):**
ఐకమత్యంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ధ్యాన మందిరం కొనసాగించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.

జగిత్యాల బ్రాహ్మణ వీధిలో నిర్మించిన ఆధ్యాత్మిక ధ్యాన మందిరంలో ధార్మిక కార్యక్రమాలను ఐకమత్యంగా అందరి సహకారంతో కార్యక్రమాలు కొనసాగించాలని ఎమ్మెల్యే దా సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం ధ్యాన మందిరం నిర్మాణం చివరి దశకు చేరుకున్న సందర్భంగా కొద్ది రోజుల్లో పూర్తి కానున్న నేపథ్యంలో మంచి రోజును పురస్కరించుకొని పుణ్యావాచన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఈ వీధి కుటుంబ సభ్యునిగా తనకెంతో ఆనందంగా ఉందని బ్రాహ్మణులలో చాలామంది నిరుపేదలు ఉన్నారని వారు కార్యక్ర మాలు నిర్వహించుకోవడానికి విద్యా మందిరం ఉపయుక్తంగా ఉంటుందని నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపినారు. అంతేకాకుండా ధ్యాన మందిరము ఈశాన్య భాగంలో ప్రాచీనమైన ఇంటి నిర్మాణం శిథిలావస్థకు చేరుకుందని వెంటనే దాన్ని తొలగించడానికి సంబంధిత అధికారులకు తెలియజేసి శిథిలావస్థ నిర్మాణాన్ని తొలగించాలని రాబోయే వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తుగా నిర్మాణ తొలగింపుకై. కలెక్టర్కు సమాచారం అందించి మున్సిపల్ సిబ్బందితో ఈవో సురేందర్ ఎండోమెంట్‌పై అధికారులకు తెలియజేసి శిథిలావస్థ శిథిలాలను తొలగించాలని సూచించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన వైదిక క్రతువులో పాల్గొని బ్రాహ్మణ ఆశీర్వాదాన్ని పొందారు.

మునుముందు ధ్యాన మందిరంకు కావలసిన అవస్థాపన సౌకర్యాల కోసం తన వంతు కృషి చేయగలనని, బ్రాహ్మణ బంధువులు అందరూ కూడా దాతల సహకారం పొంది ధ్యాన మందిరం అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల శ్రీనివాస్ మోతే ఉమాకాంత్ శర్మ , మందిరం భారవి శర్మ ,మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, చంద్రశేఖర్, శ్రీధర గణపతి , పార్థసారథి శర్మ ,వేణుగోపాల్ ,శ్రీనివాస్, కార్తీక్, కిరణ్, ఈవో సురేందర్ వార్డు నాయకులు అను మల్ల రఘు, భాస్కర్ శర్మ రాజేందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# మణిరత్నంకు పవన్ ఊరట

టాలీవుడ్‌లో ఒకప్పుడు భారీ రెమ్యూనరేషన్ తీసుకునే హీరోగా రికార్డులు క్రియేట్ చేసిన పవన్ కళ్యాణ్ ప్రస్తుతం తన ఫోకస్ మొత్తం ఏపీ రాజకీయాలపైనే ఉంది. రాజకీయాలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ కు ఇప్పుడు సినిమాలు చేసేంత తీరిక ఉండటం లేదు. అందుకే ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేయడానికి కూడా పవన్ కు వీలు పడటం లేదు. పవన్ చేతిలో ప్రస్తుతం పలు ప్రాజెక్టులుండగా వాటిలో అన్నింటికంటే ముందు మొదలైన సినిమా హరి హర వీరమల్లు. ఎప్పుడో కరోనాకు ముందు మొదలైన ఈ సినిమా ప్రొడక్షన్‌లోనే నాలుగేళ్లుంది. దీంతో వీరమల్లు సినిమాకు నిర్మాతకు బడ్జెట్ విపరీతంగా పెరిగింది. మొత్తానికి ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా జూన్ 12న రిలీజ్ అవుతుందన్నారు.

హమ్మయ్యా ఇన్నేళ్లకు వీరమల్లు రిలీజ్ కు నోచుకుందని సంతోషించేలోపు ఇప్పుడు మరోసారి ఈ సినిమా వాయిదా పడుతుంది. సీజీ వర్క్ ఇంకా పూర్తవనందున వీరమల్లుని జులైకి వాయిదా వేసినట్టు తెలుస్తోంది. దీంతో నిర్మాతకు మరోసారి తలనొప్పి మొదలైంది. అసలే సినిమాకు భారీ ఖర్చైందనుకుంటుంటే ఇప్పుడు మరోసారి సినిమా వాయిదా పడటం వల్ల నిర్మాతకు ఆ ఖర్చు ఇంకాస్త పెరగనుంది. ఐదేళ్లుగా పవన్ కళ్యాణ్‌ను, వీరమల్లు సినిమాను మాత్రమే నమ్ముకుని దానిపైనే ఉన్న నిర్మాత రత్నం నష్టాన్ని గుర్తించి పవన్ తన వంతు సాయాన్ని చేస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే పవన్ వీరమల్లు కోసం తీసుకున్న అడ్వాన్స్ రూ. 11 కోట్లను వెనక్కి ఇవ్వనున్నాడని సమాచారం. ఇది నిర్మాత రత్నంకు ఎంతో ఊరటనిచ్చే విషయం. ఇప్పటివరకు వీరమల్లు కోసం పెట్టుబడి పెట్టడం తప్పించి లాభాలను అందుకోని ఈ సినిమాకు పవన్ తీసుకున్న అడ్వాన్సును కూడా వెనక్కి ఇవ్వడమంటే రత్నంకు ఇదెంతో పెద్ద విషయం. మామూలుగా ఒక్కో సినిమాకీ రూ.75 కోట్లు తీసుకునే పవన్ ఈ సినిమా కోసం రూ.50 కోట్లే తీసుకోనుండగా, అందులో అడ్వాన్సుగా రూ.11 కోట్లు తీసుకున్నాడట.


# జూన్ 6న 'ఢీ' రీ రిలీజ్



డైనమిక్ స్టార్ విష్ణు మంచు హీరోగా, జెనీలియా హీరోయిన్‌గా శ్రీనువైట్ల తెరకెక్కించిన చిత్రం 'ఢీ'. 2007లో విడుదలైన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో శ్రీహరి పాత్ర, బ్రహ్మానందం కామెడీ, సునీల్ ట్రాక్ ఆడియెన్స్‌ను ఎంతగా మెప్పించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ చిత్రంలో విష్ణు కామెడీ టైమింగ్‌కు కాసుల వర్షం కురిసింది. విష్ణు మంచు కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన 'ఢీ' మూవీనీ జూన్ 6వ తేదీన రీ రిలీజ్ చేస్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విష్ణు నుంచి వచ్చిన ఈ కామెడీ బ్లాక్ బస్టర్ సినిమాను మళ్లీ ఆడియెన్స్ ముందుకు తీసుకు రావాలని మేకర్లు ఫిక్స్ అయ్యారు. ఈ క్రమంలోనే ఈ వారంలో థియేటర్లోకి ఢీ మూవీని మళ్లీ అందించబోతోన్నారు. అసలే ఇప్పుడు విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'కన్నప్ప' ప్రమోషన్స్‌లో ఉన్నారు. విష్ణు ఈ కన్నప్ప చిత్రంతో సందడి చేసే కంటే ముందే మళ్లీ 'ఢీ'తో మరోసారి అందరినీ మెప్పించనున్నారు. 'కన్నప్ప' చిత్రాన్ని జూన్ 27న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే.

# జూన్ 13న "కట్టప్ప జడ్జిమెంట్"

అపోలో ప్రొడక్షన్స్ పతాకంపై రావూరి వెంకట స్వామి నిర్మాతగా బాహుబలి కట్టప్ప సత్యరాజ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం "కట్టప్ప జడ్జిమెంట్". తీర్పుగల్ విర్కపడుమ్ తమిళ చిత్రాన్ని తెలుగులో కట్టప్ప జడ్జిమెంట్ పేరుతో తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు నిర్మాత వెంకట స్వామి. బాహుబలి కట్టప్ప అంటే తెలుగులో తెలియని ప్రేక్షకులు వుండరు. అంతలాఎడతెగని అనుబంధం ఉంది తెలుగులో సత్యరాజ్ గారికి. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం యు/ఏ సర్టిఫికెట్ అందుకుంది. జూన్ 13న తెలుగులో విడుదల చేయడానికి నిర్మాత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యర్థి పాత్రలో మధుసూదనరావు అద్భుతంగా నటించారు. పూర్తి మాస్ ఎలిమెంట్స్ తో రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అనడంలో సందేహం లేదు. కట్టప్ప ఏ విషయంలో ఎలాంటి జడ్జిమెంట్ ఇచ్చాడో వెండితెరపై చూసి తెలుసుకోండి. ఈ చిత్రానికి ధెరన్ దర్శకత్వం వహించారు.



# జూన్ 6న 'పాడేరు 12వ మైలు'

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి ఆశీసులతో సాయి లక్ష్మీ గణపతి మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై సత్యం రాజేష్, శ్రవణ్ , కాలకేయ ప్రభాకర్ ప్రధాన పాత్రల్లో ఎన్. కె దర్శకత్వంలో గ్రంధి త్రినాధ్ ప్రొడ్యూసర్‌గా లోతేటి కృష్ణ కో ప్రొడ్యూసర్‌గా సుహాన హీరోయిన్ గా నటిస్తోన్న చిత్రం 'పాడేరు 12వ మైలు' అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ ను నటకిరీటి రాజేంద్రప్రసాద్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... పాడేరు 12వ మైలు సినిమా ట్రైలర్ చాలా చక్కగా ఉంది, సినిమా కూడా అందరిని అలరిస్తుందని ఆశిస్తున్నాను, డైరెక్టర్ ఎన్.కె అలాగే నిర్మాత గ్రంధి త్రినాధ్ కు మంచి పేరు రావాలని, ఇలాంటి మరిన్ని కొత్త కాన్సెప్ట్ సినిమాలు రావాలని కోరుకుంటున్నాను, జూన్ 6న అందరూ ఈ సినిమాను థియేటర్స్ లో చూసి ఆనందించాలని అన్నారు.



ఈ సందర్భంగా నిర్మాత గ్రంధి త్రినాధ్ మాట్లాడుతూ... పాడేరు 12వ మైలు సినిమా బాగ వచ్చింది, డైరెక్టర్ , యాక్టర్స్ అందరూ బాగా సపోర్ట్ చెయ్యడంతోనే మా సినిమా ఇంత కలర్ ఫుల్ గా ఉంది, శ్రీ పాడేరు మొదకొండమ్మ తల్లి బ్లెస్సింగ్స్ మా పై ఎప్పుడూ ఇలానే ఉండాలని, ప్రేక్షకులు, మీడియా వారు మా సినిమాను తప్పకుండా పాజిటీవ్ గా రిసీవ్ చేసుకుంటారనే నమ్మకం ఉంది, ఇదివరకు మేము విడుదల చేసిన టీజర్, సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ లభించింది, సినిమా కూడా నచ్చుతుందని నమ్మకంగా ఉందన్నారు.

# నా ఆలోచనలు, స్వరాలన్నీ 'సయ్యారా'లో ఉన్నాయి- మోహిత్ సూరి



యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణంలో మోహిత్ సూరి తెరకెక్కించిన చిత్రం 'సయ్యారా'. వైఆర్ఎఫ్ బ్యానర్ నుంచి వచ్చే ప్రేమ కథా చిత్రాలకు ఉండే ఫాలోయింగ్, క్రేజ్ అందరికీ తెలిసిందే. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగానే ఈ 'సయ్యారా' చిత్రాన్ని రూపొందించారు. అహాన్ పాండేను హిందీ చిత్ర పరిశ్రమకు ఈ చిత్రంతోనే హీరోగా పరిచయం చేయనున్నారు. రీసెంట్‌గా టీజర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. టీజర్ విడుదలైనప్పటి నుంచి 2025లో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే రొమాంటిక్ మూవీగా మారింది సైయారా. ఓ వైపు మోహిత్ సూరి, మరోవైపు యష్‌రాజ్ ఫిల్మ్స్ ..ఇద్దరూ అద్భుతమైన ప్రేమకథలను రూపొందించటంలో సుప్రసిద్ధులు. వీరిద్దరి కలయికలో ఇప్పుడు వస్తున్న ప్రేమకథా చిత్రం సైయారా కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. హీరోహీరోయిన్ మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది.

యష్‌రాజ్ ఫిల్మ్స్'సయ్యారా' మూవీ నుంచి టైటిల్ ట్రాక్‌ను విడుదల చేసింది. ఐదేళ్ల నుంచి ఎంతో జాగ్రత్తగా సేకరించి, శ్రద్ధగా రూపొందించిన పాటలు, ఆలోచనలు, స్వరాలన్నీ ఈ సినిమాలో ఉన్నాయని డైరెక్టర్ మోహిత్ సూరి పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ "నాకు ఎంతో దగ్గరైన స్నేహితులకు మాత్రమే తెలిసిన విషయమేమంటే నేను కొత్త మ్యూజిక్ డైరెక్టర్స్, సింగర్స్‌ని కలవటానికి ఇష్టపడుతుంటాను. పుస్తకాలను ఎంతో ఇష్టంగా చదివేవాళ్లు పుస్తకాలను ఎలాగైతే సేకరిస్తారో నేను అలాగే పాటలను, స్వరాలను సేకరిస్తుంటాను.

సయ్యారా సినిమా విషయానికి వస్తే నేను ఐదేళ్లుగా సేకరించిన పాటలు, ఆలోచనలు, స్వరాలన్నీ ఈ ఆల్బమ్‌లో ఉన్నాయి. మనసుని తాకేలా, సరికొత్త, ఆహ్లాదకరమైన ఆల్బమ్‌ను సయ్యారా సినిమాతో అందించాలనుకుంటున్నాను. కొత్తవారితో చేస్తున్న ఈ సినిమాలో పాటలన్నీ.. సరికొత్త రొమాంటిక్ ఆల్బమ్‌ను సిద్ధం చేయాలనుకుని చేసినవే. ఈ పాటలు నా హృదయానికెంతో దగ్గరైనవి.

# కమల్ హాసన్ "థగ్ లైఫ్" రిలీజ్




ఈ సంవత్సరం భారత సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో "థగ్ లైఫ్" ఒకటి. లోకనాయకుడు కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో ఈ హై-ఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా రేపు (జూన్ 5) థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. 'నాయకుడు' సినిమా తర్వాత దాదాపు 38 ఏళ్లకు ఈ క్రేజీ కాంబో రిపీట్ అవుతుండడంతో థగ్ లైఫ్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇండియన్ సినిమాలో బిగ్ పవర్ హౌసెస్ కమల్ హాసన్, మణిరత్నం 38 ఏళ్ల తరువాత ఈ సినిమాతో మళ్లీ కలిసి రావడం విశేషం. వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' ఇండియన్ సినిమా చరిత్రలో ఓ లెజెండరీ మూవీగా నిలిచిపోయింది. అదే స్థాయిలో 'థగ్ లైఫ్'పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ కి హ్యూజ్ రెస్పాన్స్ రాగా.. సినిమా పై అంచనాలు పెరిగిపోయాయి. టీజర్, ట్రైలర్ దేశవ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేశాయి. ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో పాటలు చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేస్తున్నారు మేకర్స్.

ఈ సినిమాలోని శింబు, అశోక్ సెల్వన్, త్రిష కృష్ణన్, అభిరామి లాంటి స్టార్ తారాగణం కీలక పాత్రలు పోషించడం మరింత ఆసక్తిని పెంచుతోంది. తమిళ్‌తో పాటు తెలుగులోను ఈ సినిమాకు సాలిడ్ బజ్ ఉంది. హీరో నితిన్ ఫాదర్ ఎన్. సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు 'థగ్ లైఫ్'ని గ్రాండ్‌గా విడుదల చేస్తోంది. విక్రమ్, అమరన్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు నిర్మించిన రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిలింస్ నుంచి వస్తున్న థగ్ లైఫ్.. ఆ సంస్థకు హ్యాట్రిక్ విజయాన్ని అందిచడం ఖాయమనే అంచనాలున్నాయి.

# జూన్ 6న మ్యాడ్ నెస్ మొదలైంది

బన్నీ వాస్ వర్క్స్ తో కలిసి నవతరం నిర్మాణ సంస్థలు సప్త అశ్వ క్రియేటివ్స్ మరియు వైరా ఎంటర్టైన్మెంట్స్ ఒక ఆసక్తికర చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి కట్టిపడేసే ప్రీ-లుక్ పోస్టర్ విడుదలైంది. ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారి, ట్రేడ్ తో పాటు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్ పై బన్నీ వాస్ తొలిసారిగా సినిమాను సమర్పిస్తుండటం.. ఈ ప్రాజెక్ట్ పై నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది. ఈ చిత్ర నిర్మాతలలో ఒకరైన భాను ప్రతాప గతంలో బన్నీ వాస్ తో కలిసి తండేల్ కి పని చేసి, బ్లాక్ బస్టర్ ను అందించారు. ఈ ద్వయం 'ఆయ్', 'సింగిల్' వంటి సినిమాలతో తమ విజయ పరంపరను కొనసాగిస్తూ, ఈ ప్రాజెక్ట్ పై అంచనాలను పెంచుతున్నారు.

'హాయ్ నాన్న' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని అందించిన వైరా ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ చేతులు కలపడం ఈ ప్రాజెక్ట్ కి అదనపు బలాన్ని చేకూరుస్తుంది. తాజాగా ఆవిష్కరించబడిన ఆసక్తికరమైన ప్రీ-లుక్ పోస్టర్.. ఉత్సుకతను రేకెత్తించడంతో పాటు, నవ్వులను చిందించేలా ఉంది. ఎరుపు రంగు టోపీలు, నీలిరంగు ముసుగులు ధరించి వరుసగా నిల్చొని ఉన్న కొందరు వ్యక్తులతో కూడిన ఈ పోస్టర్.. ఫన్, మిస్టరీ, మ్యాడ్ నెస్ తో రోలర్‌కోస్టర్‌ను సూచిస్తుంది. జూన్ 6న ఫస్ట్ లుక్ ని విడుదల చేయనున్నట్లు పోస్టర్ లో ప్రకటించిన నిర్మాతలు.. సరికొత్త వినోదాత్మక చిత్రాన్ని అందించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ చిత్రంతో విజయేంద్ర ఎస్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ సినిమాకి సోమరాజు పెన్మెత్స సహ నిర్మాత. ఆర్.ఆర్. ధ్రువన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే, ఆర్ట్ డైరెక్టర్‌గా గాంధీ నడికుడికర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రాజీవ్ కుమార్ రామా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా శిల్పా టంగుటూరు వ్యవహరిస్తున్నారు.



# మృణాల్ ఆశలన్నీ ఆ సినిమా మీదే?

బాలీవుడ్ లో రాణిస్తూ సీతారామం తో తెలుగు ఎంట్రీ ఇచ్చిన భామ మృణాల్ ఠాకూర్. ఆమె చేస్తున్న సినిమాల సంఖ్య తక్కువే అయినా ఇంపాక్ట్ మాత్రం బాగుంది. తెలుగులో సీతారామం హిట్ కాగా నెక్స్ట్ వచ్చిన హాయ్ నాన్నతో కూడా సక్సెస్ అందుకుంది. ఐతే థర్డ్ మూవీగా చేసిన ది ఫ్యామిలీ స్టార్ మాత్రం నిరాశపరిచింది. ఆ సినిమా తర్వాత మృణాల్ నెక్స్ట్ ఛాన్స్ అందుకోవడానికి కాస్త టైం తీసుకుంది. మరి అవకాశాలు రాలేదా లేదా తనకు నచ్చిన కథలు రాలేదా అన్నది తెలియదు కానీ అమ్మడు ఏడాది దాకా టైం తీసుకుంది. ఐతే లేటెస్ట్ గా అడివి శేష్ హీరోగా వస్తున్న డెకాయిట్ ఛాన్స్ అందుకుంది మృణాల్ ఠాకూర్. డెకాయిట్ అంటూ ఒక లవ్ స్టోరీ విత్ యాక్షన్ మూవీతో రాబోతున్నారు. అడివి శేష్ చేస్తున్న ప్రతి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. ఓ పక్క గూఢచారి 2 సినిమా చేస్తూనే మరోపక్క డెకాయిట్ ని చేస్తున్నాడు అడివి శేష్. శేష్ తో మృణాల్ జత కడుతూ వస్తున్న డెకాయిట్ సినిమా నుంచి వచ్చిన టీజర్ అంచనాలను పెంచింది. ఐతే మృణాల్ చేతిలో ఉన్న ఏకైక తెలుగు సినిమా డెకాయిట్ మాత్రమే. అందుకే ఆ సినిమా మీదే తన ఆశలన్నీ పెట్టుకుంది అమ్మడు. డెకాయిట్ హిట్ పడితే మరికొన్ని అవకాశాలు వస్తాయి. ఐతే కథల ఎంపికలో మృణాల్ ఠాకూర్ కూడా తన ప్రత్యేకత చాటుతుంది. రెగ్యులర్ సినిమాల్లా కాకుండా హీరోయిన్ గా ఎంతోకొంత ఇంపాక్ట్ చూపించే కథలనే ఆమె సెలెక్ట్ చేసుకుంటుంది. ఐతే ఆ తర్వాత సినిమాలే ఆమె పాపులారిటీ కొనసాగించలేకపోయాయి. డెకాయిట్ సక్సెస్ అయితే మృణాల్ మళ్లీ



టాలీవుడ్ లో వరుస సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది. ఐతే తెలుగు సినిమాలు చేస్తున్నా కూడా బాలీవుడ్ లో కూడా ప్రాజెక్ట్ లు చేస్తుంది మృణాల్ ఠాకూర్. అమ్మడు చేస్తున్న సినిమాల మీద ఆడియన్స్ ఆసక్తిగా ఉంటున్నారు. తెలుగు, హిందీ భాషల్లో మృణాల్ కి మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. RNI: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**